


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 228 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 20 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## టీటీడీకి రూ.6 కోట్ల భారీ విరాళం అందించిన చెన్నై భక్తుడు



- తిరుమల వెంకన్నకు భారీ విరాళం
- విరాళం చెక్కులను టీటీడీ అదనపు ఈవోకు అందించిన వర్ధమాన్ జైన్
- ఎస్వీబీసీకి రూ.5 కోట్లు, గోసంరక్షణ ట్రస్టుకు రూ.1 కోటి విరాళం

తిరుపతి : కలియుగ ప్రత్యక్ష దైవం,

## నెల్లిమర్ల మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థి ఆత్మహత్య




- విజయనగరం జిల్లా నెల్లిమర్ల మిమ్స్ కాలేజీలో ఘటన
- ఎంబీబీఎస్ సెకండియర్ లో పరీక్ష తప్పిన సాయి మణిదీప్
- మానసికంగా కుంగుబాటుకు గురై బలవన్మరణం
- సాయి మణిదీప్ స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు

## మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.



ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్?రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. భక్తుల గుడారాల్లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో భయ భ్రాంతులకు గురైన భక్తులు శిబిరాల నుంచి బయటకు పరుగులు తీశారు. వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో

## ఢిల్లీ బయలుదేరి వెళ్లిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా



అమరావతి, జనవరి 19: ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజులు పర్యటన ముగించుకొని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఆదివారం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి అమిత్ షా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయంలో అమిత్ షాకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### నేరుగా సీఎం చంద్రబాబు నివాసానికి..

ఏపీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి అమిత్ షా శనివారం రాత్రి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా రోడ్డు మార్గం ద్వారా ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసానికి అమిత్ షా వెళ్లారు. సీఎం చంద్రబాబు నివాసంలో ఇచ్చిన విందుకు అమిత్ షా హాజరయ్యారు. మిగతా..2లో

## ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు: పవన్ కల్యాణ్

- ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న పవన్
- ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని వెల్లడి
- మూగ జీవాల ప్రాణాలు కూడా కాపాడారని ప్రశంసలు



కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని, ముఖ్యంగా, విజయవాడ వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు మర్చిపోలేమని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 18 వేలకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించిందని, మూగ జీవుల ప్రాణాలను కూడా రక్షించిందని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాజెక్టులకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు.

## ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్



- ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- ఎన్డీఆర్ఎఫ్ నూతన ప్రాంగణం ప్రారంభోత్సవంలో పాల్గొన్న లోకేశ్

కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో నిర్వహించిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం 20వ వ్యవస్థాపక దినోత్సవంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మిగతా..2లో

## వైసీపీ అధినేత జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి గొట్టిపాటి..

- వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు విధ్వంసం చేసిన జగన్..
- జగన్‌కు ఒక్క అవకాశమని నమ్మి గెలిపిస్తే ఏపీని 20 ఏళ్లు వెనక్కి నెట్టారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు.
- విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మంత్రి ధ్వజమెత్తారు.



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు పోడుస్తున్నారంటూ వైసీపీ చేసే విష ప్రచారాన్ని ప్రజలెవ్వరూ నమ్మొద్దని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విద్యుత్ వ్యవస్థపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కక్షపెట్టుకున్నారని, అందుకే రోజూ అసత్యాలతో బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు విధ్వంసం చేసిన జగన్.. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మంత్రి ధ్వజమెత్తారు. అలాంటి పరిస్థితుల నుంచి సీఎం చంద్రబాబు తన అనుభవంతో ఆ వ్యవస్థను సరిదిద్దారని చెప్పారు. ఇదే ఆయన అనుభవానికి నిదర్శమని గొట్టిపాటి చెప్పుకొచ్చారు.

### అసత్యాలెందుకు జగన్..?

ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందిస్తుండటాన్ని చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారని, అందుకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల ప్రయోజనంపై అవగాహన లేకపోవడం వల్లే జగన్ అసత్యాల ప్రచారం ప్రారంభించారని మండిపడ్డారు. మిగతా..2లో

## ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్: సీఎం చంద్రబాబు



- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు
- ఎన్ఐడీఎం భవనాలకు ప్రారంభోత్సవం

ఎక్కడ ఏ విపత్తు వచ్చినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్ అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## పవన్‌ను సీఎం సీఎం అని అన్నప్పుడు.. లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి?..

- నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్లు రోజురోజుకీ
- నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ డిమాండ్
- పవన్ కల్యాణ్‌ను కూడా జనసేన కార్యకర్తలు సీఎం.. సీఎం అని పిలుస్తున్నారు.
- కార్యకర్తల్లో ధైర్యం నింపిన లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి అని నిలదీశారు.



వివరాలు 2లో..

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్లు రోజురోజుకీ పెరుగు తున్నాయి. ఇప్పటివరకు టీడీపీ కార్యకర్తల నుంచే వినిపించగా.. ఇప్పుడు సెకండ్ గ్రేడ్ కేడర్ కూడా ఈ డిమాండ్‌ను వినిపిస్తుంది. తాజాగా మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని అడిగారు. నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ డిమాండ్ చేశారు. ఎవరి పార్టీ కార్యకర్తల మనోభావాలు వారికి ఉంటాయని, దీన్ని సోషల్ మీడియా, మీఇయా ఛానళ్లు వక్రీకరించడం మిగతా..2లో

## చంద్రబాబు భజనను పెంచిన పవన్‌కల్యాణ్

- సందు దొరికితే చాలు వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని
- గతంలో ఎప్పుడూ కూడా తిరుమలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని వెల్లడించారు.
- , తెలంగాణ నుంచి రూ. 8 వేల కోట్ల విద్యుత్ బకాయిలున్నాయని,




అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భజన పెంచారని వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ తండ్రి భజనను తగ్గించగా పవన్‌కల్యాణ్ పెంచారని విమర్శించారు. ఆదివారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో అసమర్ధపాలన కొనసాగుతుందని, , ప్రభుత్వానికి దేనిపైనా కూడా కంట్రోల్ లేదని విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో అనేక సమస్యలుండగా వైఎస్ జగన్ ప్యాలెస్‌లోపై ఆరోపణలు చేయడం దౌర్భాగ్యకరమని పేర్కొన్నారు. సందు దొరికితే చాలు వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు మాదిరిగా క్విడ్‌ప్రోకు పాల్పడి ఇళ్లను తీసుకోలేదని విమర్శించారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దు గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, తెలంగాణ నుంచి రూ. 8 వేల కోట్ల విద్యుత్ బకాయిలున్నాయని, వాటి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. చంద్రబాబు అవివేకం వల్లే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని మరోసారి ఆరోపించారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ముమ్మాటికి మానవతప్పిదంతోనే జరిగిందని దుయ్యబట్టారు. గతంలో ఎప్పుడూ కూడా తిరుమలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని వెల్లడించారు. తిరుమలలో జరుగుతున్న మానవతప్పిదాలపై ఎన్డీయే ఎందుకు విచారణ జరిపించడం లేదని అంబటి నిలదీశారు.

### నారా లోకేష్‌పై అమిత్ షా ఫిర్యాదు

రాష్ట్రంలో చంద్రబాబు తనయుడు, మంత్రి నారా లోకేష్ ప్రవర్తన తీరుపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తమ వద్ద సమాచారం ఉందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. మిగతా..2లో

## బెంజ్ కారు ఉంటే.. అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు?:




2లో

నిజామాబాద్: పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అయితే ఏర్పాటు ప్రకటించిన విధానంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని మండిపడ్డారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానించకుండా, ప్రొటోకాల్ పాటించకుండా కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని విమర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు కూడా సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. నిజామాబాద్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పసుపుబోర్డు ఏర్పాటుపై మీడియాతో మాట్లాడారు. 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు పసుపు బోర్డు గురించి లేఖ రాసినట్లు గుర్తుచేశారు. ప్రధాని మోదీని రెండు సార్లు కలిశానని చెప్పారు. పసుపు బోర్డుకు ప్రయత్నం చేస్తేనే పసుపు ఆధారంగా రావాల్సిన పరిశ్రమల కోసం కృషి చేశానన్నారు. మిగతా..2లో

## రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి..

- రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్
- రైతులు దేశానికి వెన్నెముక అని.. అలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతున్నదని మండిపడ్డారు.
- దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నారని నిలదీశారు.
- ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదన్న




వివరాలు 2లో..

హైదరాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలో 24 గంటలు గడవకముందే రుణభారంతో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్యాంకుల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల చావులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నారని నిలదీశారు. రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలిపారు. వరుసగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని.. అలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇప్పటి వరకు మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా..2లో

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
సోమవారం - 20 - జనవరి- 2024

## నెల్లిమర్ల మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థి ఆత్మహత్య

మొదటి పేజి తరువాయి

అమరావతి : విజయనగరం జిల్లా నెల్లిమర్ల వైద్య కళాశాలలో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ విద్యార్థి పేరు అటుకూరి సాయి మణిదీప్. అతడి స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు. 24 ఏళ్ల సాయి మణిదీప్ నెల్లిమర్లలోని మిమ్స్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసిస్తున్నాడు. ఎంబీబీఎస్ సెకండియర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఇతర విద్యార్థులు ముందుకు వెళుతుంటే, తాను వెనుకబడిపోతున్నానంటూ మానసిక కుంగుబాటుకు లోనయ్యాడు. దాంతో, హాస్టల్ లోని తన గదిలో పురుగుల మందు తాగా బలవన్మరణం చెందాడు. ఇతర విద్యార్థులు గది తలుపులు తెరిచి చూడగా, సాయి మణిదీప్ అపస్మారక స్థితిలో కనిపించాడు. దాంతో ఆ విద్యార్థులు కాలేజీ మేనేజ్ మెంట్ కు తెలియజేశారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అటు, సాయి మణిదీప్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## టీటీడీకి రూ.6 కోట్ల భారీ విరాళం అందించిన చెన్నై భక్తుడు

మొదటి పేజి తరువాయి

భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి భారీ విరాళం అందింది. చెన్నైకి చెందిన భక్తుడు వర్ధమాన్ జైన్ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలోని ట్రస్టులకు ఏకంగా రూ.6 కోట్ల విరాళం ఇచ్చారు. ఇందులో ఎస్వీబీసీ (చానల్)కి రూ.5 కోట్లు, శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టుకు రూ.1 కోటి విరాళం ప్రకటించారు. వర్ధమాన్ జైన్ విరాళం చెక్కులను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందించారు. వర్ధమాన్ జైన్ కుటుంబం గతంలోనూ టీటీడీకి భారీ విరాళాలు అందించినట్టు తెలుస్తోంది.

## ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తో పాటు రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నూతన ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ నూతన ప్రాంగణాన్ని హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులతో కలిసి నారా లోకేశ్ పరిశీలించారు. సంస్థకు సంబంధించిన విషయాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. అనంతరం ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణ ప్రారంభోత్సవంలో ఇతర నేతలతో కలిసి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మొక్క నాటారు. విపత్తుల సమయంలో ఎలా ఎదుర్కోవాలో తెలిపే విన్యాసాల రూపంలో ఎన్డీఆర్ఎఫ్ ప్రదర్శనను వీక్షించారు. అనంతరం తిరుపతి రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇతర నేతలతో కలిసి మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గన్నవరం ఎయిర్ పోర్ట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు దగ్గరుండి నారా లోకేశ్ వీడ్కోలు పలికారు.

## ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఉమ్మడి కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి సీఎం చంద్రబాబు కూడా పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ సౌత్ క్యాంపస్ భవనాలను అమిత్‌షాతో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్డీఆర్ఎఫ్ సేవలను కొనియాడారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, అడవుల దహనం, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ రక్షణ చర్యలతో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటుందని అన్నారు. "దేశంలో లక్షల మంది ప్రాణాలను ఎన్డీఆర్ ఎఫ్ బలగాలు కాపాడుతున్నాయి. మన దేశంలో వచ్చిన విపత్తులతో పాటు 2011లో జపాన్, 2015లో నేపాల్, 2023లో టర్కీలో విపత్తులు వచ్చిన సమయంలో మన ఎన్డీఆర్ఎఫ్ నే సేవలందించింది. 2014లో ఉత్తరాంధ్రలో వచ్చిన హుద్‌హుద్, ఇటీవల బుడమేరు వరదల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ చేసిన సాహసోపేతమైన సేవలను ప్రత్యక్షంగా చూశాను. ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణం ఏపీలో ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. 2014లో ఆనాటి రక్షణశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ చేతుల మీదుగా ఈ ప్రాంగణానికి శంకుస్థాన చేశారు. ఎన్ఐడీఎంకు 2018లో వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేశారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కు 50 ఎకరాలు, ఎన్ఐడీఎం ప్రాంగణం నిర్మాణానికి 10 ఎకరాల భూమి ఇచ్చాం. రెండూ పూర్తయి నేడు హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది" అని అన్నారు.

## రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి..

మొదటి పేజి తరువాయి

వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాడని హరీశ్‌రావు విమర్శించారు. గతంలో రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టు చేసి, పోలీస్ యాక్ట్ (30) పేరుతో జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కారని విమర్శించారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారని అన్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పులు తెస్తున్నారని.. ఆ అప్పులు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అని మభ్య పెట్టి.. 500 బోనస్ అని మోసం చేసి.. పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ దురవస్థ వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదన్న విషయం, కాంగ్రెస్ పాలకులు పూర్తిగా మరిచిపోయినట్లున్నారని హరీశ్‌రావు అన్నారు. రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి అని విజ్ఞప్తి చేశారు. ఆత్మహత్యలు పరిష్కారం కాదని.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా అందరికీ రుణమాఫీ, రైతు భరోసా, అన్ని పంటలకు 500 బోనస్ హామీలు అమలు చేసే దాకా నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## పవన్‌ను సీఎం సీఎం అని అన్నప్పుడు.. లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి?..

మొదటి పేజి తరువాయి

సరికాదని హితవుపలికారు. నారా లోకేశ్ కష్టాన్ని గుర్తించాలని కేడర్ కోరుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఓడిపోయి, భవిష్యత్తు ఏంటో కూడా తెలియని జగన్నే సీఎం.. సీఎం అని అంటున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్‌ను కూడా జనసేన కార్యకర్తలు సీఎం.. సీఎం అని పిలుస్తున్నారు.. అలాంటిది తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యం నింపిన లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి అని నిలదీశారు. కరుడుగట్టిన టీడీపీ కార్యకర్తగా లోకేశ్ డిప్యూటీ సీఎం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఇది తన ఒక్కడి అభిప్రాయం కాదని.. కార్యకర్తల మనసులోని మాట అని చెప్పారు. దీనిపై పార్టీ అధినేత చంద్రబాబు తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని.. అది కార్యకర్తలు అందరికీ శిరోధార్యం అని స్పష్టం చేశారు. నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలన్న పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదనను తాను సమర్థిస్తున్నానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం పదవికి నారా లోకేశ్ వంద శాతం అర్హుడని పేర్కొన్నారు. రాజకీయంగా అనేక దక్కామొక్కిలు తిని, అవమానాలు ఎదుర్కొన్న తర్వాత యువగళం పాదయాత్రతో తనలోని నాయకత్వ లక్షణాలను లోకేశ్ నిరూపించుకున్నారని అన్నారు. లోకేశ్ బాబు పోరాట పటిమను చూసి టీడీపీ కేడర్‌తో పాటు రాష్ట్ర ప్రజానీకం కూడా అండగా నిలిచి, ఆయన నాయకత్వానికి జై కొట్టిందని తెలిపారు. డిప్యూటీ సీఎం పదవికి అన్ని విధాల అర్హుడైన లోకేశ్ పేరును పరిశీలించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.

## చంద్రబాబు భజనను పెంచిన పవన్‌కల్యాణ్

మొదటి పేజి తరువాయి

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడపడితే అక్కడ వసూళ్ల కార్యక్రమాన్ని చేస్తున్నారని , ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని , లోకేష్‌ను కంట్రోల్‌లో పెట్టాలని అమిత్ షా చంద్రబాబుకు సూచించారని తెలిపారు. చంద్రబాబుకు గత్యంతరం లేకనే పవన్‌ను డిప్యూటీ సీఎంగా చేశారని విమర్శించారు.

## ముగిసిన సంక్రాంతి సెలవులు... విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్ లో కిటకిట

### రేపటి నుంచి తెరుచుకోనున్న విద్యాసంస్థలు

### పిల్లలతో తిరుగు ప్రయాణమవుతున్న కుటుంబాలు

### అదనపు బస్సులు ఏర్పాటు చేసిన ఏపీఎస్ఆర్టీసీ

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సెలవులు ముగిశాయి. రేపటి నుంచి విద్యా సంస్థలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ నేపథ్యంలో, సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వచ్చిన వారు తిరుగు ప్రయాణమవుతున్నారు. దాంతో బస్సులు, రైళ్లు క్రిక్కిరిసిపోతున్నాయి. ఏపీలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పిల్లలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో కుటుంబాలతో పయనమవుతున్నారు. తిరుగు ప్రయాణమవుతున్న వారితో విజయవాడ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో రద్దీ విపరీతంగా పెరిగింది. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టీసీ పలు ప్రాంతాలకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు ఆర్టీసీ అదనపు బస్సులు తిప్పుతోంది. ఇవాళ విజయవాడ నుంచి ఆర్టీసీ 133 అదనపు బస్సులు నడుపుతోంది. ఈ స్పెషల్ బస్సుల్లో సాధారణ చార్జీలే వసూలు చేస్తున్నారు. అయితే, ఈ అదనపు బస్సుల్లో అడ్వాన్స్ బుకింగ్ సదుపాయం ఉండదని ఆర్టీసీ స్పష్టం చేసింది.

## మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

మొదటి పేజి తరువాయి



సెక్టార్ 5లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి టెంట్‌లో భోజనం వండుతుండగా మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇది అధికారికంగా ధృవీకరించలేదు. గ్యాస్ సిలిండర్లలో పేలుళ్లు సంభవించడంతో టెంట్లను మంటలు చుట్టుముట్టి పెద్ద ఎత్తున నల్లటి పొగ ఎగసిపడుతోంది. 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. అయినా మంటలు అన్ని వైపులా విస్తరిస్తున్నందున పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో మంటలు చెలరేగాయని అనధికారిక సమాచారం. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం, ఈ ఘటన జరిగిన ప్రాంతం నుంచిపెద్ద ఎత్తున పొగలు ఎగసిపడుతున్నాయి. సంబంధిత వీడియోలో ఆ దృశ్యాలను చూడవచ్చు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక సమాచారం ప్రకారం ఆదివారం ఉదయం 8 గంటల వరకూ 17 లక్షలకు పైగా యాత్రికులు మహాకుంభమేళాను సందర్శించారు. సెక్టార్ 5లో చెలరేగిన మంటలు క్రమంగా సెక్టార్ 19, 20కి కూడా వ్యాపించాయి. బలమైన గాలి కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. సమీపంలోని టెంట్‌లను కూడా చుట్టుముట్టడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అగ్నిప్రమాదం తర్వాత జాతర ప్రాంతమంతా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు ఇంకా సమాచారం అందలేదు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, భక్తులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అధికార యంత్రాంగం ప్రకటించింది. పుకార్లను పట్టించుకోవద్దని భక్తులను విజ్ఞప్తి చేసింది. ప్రమాదం తీవ్రత, వాటిల్లిన నష్టంపై సమాచారం వెల్లడించలేదు.

## వైసీపీ అధినేత జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి గొట్టిపాటి..

మొదటి పేజి తరువాయి





పీఎం కుసుమ్ పథకాల ప్రయోజనంపై అవగాహన లేకపోవడం వల్లే జగన్ అసత్యాల ప్రచారం ప్రారంభించారని మండిపడ్డారు. ఈ పథకాల ప్రయోజనాలేంటో దీర్ఘకాలంలో ప్రజలు తెలుసుకుంటారని మంత్రి చెప్పారు. ఎలాంటి అదనపు భారం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించే ఈ పథకాల వల్ల నష్టమేంటో జగన్ మోహన్ రెడ్డి చెప్పాలంటూ మంత్రి గొట్టిపాటి డిమాండ్ చేశారు.

### నాణ్యమైన విద్యుత్ వద్దా?


సూర్యఘర్, పీఎం కుసుమ్ వల్ల విద్యుత్ వినియోగదారులకు మరింత లబ్ధి చేకూరుతుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు ఉచితంగా నాణ్యమైన కరెంట్ మరింత మెరుగ్గా అందించవచ్చని ఆయన చెప్పారు. రైతులకు ఫీడర్ లెవల్‌లోనే నాణ్యమైన విద్యుత్‌ను జగన్ వద్దంటారా? అంటూ మంత్రి ప్రశ్నించారు. సూర్యఘర్ పథకం ద్వారా క్వాలిటీ గల విద్యుత్ గృహ వినియోగదారులకు అందుతుందని గొట్టిపాటి వెల్లడించారు. జగన్ నిర్లక్ష్యం చేసిన ఈ పథకాలను ఎన్డీయే ప్రభుత్వం అందిపుచ్చుకోవటాన్ని చూసి ఆయన ఓర్వలేకపోతున్నారని మంత్రి నిప్పులు చెరిగారు.

### ఒక్కటైనా ఉందా?

కుప్పంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ పథకం త్వరలో ఏపీ మొత్తం అమలు చేస్తామని మంత్రి రవికుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు సౌరవిద్యుత్ ఫలకాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో విప్లవాత్మక మార్పులు అందిపుచ్చుకోవటంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని మంత్రి చెప్పారు. ఏ మంచి పథకంపైనైనా విషం చిమ్మి వ్యవస్థను నాశనం చేసేందుకు జగన్ సైతం ముందే ఉంటారని గొట్టిపాటి ధ్వజమెత్తారు. ఇద్దరి పాలన మధ్య తేడా ఏంటో ఏపీ ప్రజలకు బాగా తెలుసంటూ చురకలు అంటించారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో గర్వంగా చెప్పుకునే పథకం ఒక్కటైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. జగన్‌కు ఒక్క అవకాశమని నమ్మి గెలిపిస్తే ఏపీని 20 ఏళ్లు వెనక్కి నెట్టారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు.

## ఢిల్లీ బయలుదేరి వెళ్లిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా

మొదటి పేజి తరువాయి



ఈ విందులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితోపాటు కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు సీనియరు నేతలు పాల్గొనున్నారు. ఈ విందు అనంతరం తిరిగి రాత్రి 10:30 గంటలకు విజయవాడలోని ఓ ప్రైవేట్ హెూటల్‌కు హెూం మంత్రి చేరుకున్నారు. రాత్రి ఆయన అక్కడే బస చేశారు.

### ఆదివారం బిజీ బిజీ..

ఇక ఆదివారం ఉదయం రాష్ట్రానికి చెందిన బీజేపీ నేతలతో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. ఆ తర్వాత కృష్ణాజిల్లా గన్నవరం మండలం కొండపావులూరులోని నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ 10వ బెటాలియన్ కార్యాలయం కొత్త క్యాంపస్‌తోపాటు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సౌత్ క్యాంపస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### పలు అంశాలపై అమిత్ షా ఆరా..

ఈ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి అమిత్ షా.. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు ఐటీ మంత్రి నారా లోకేష్‌తో చర్చించారు. అంతర్రాష్ట్ర నది జలాల వివాదాలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. అలాగే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ప్రజల మధ్యకు వస్తున్నారా?, ఆయన ప్యాలెస్‌లకు సంబంధించిన విషయాలను సైతం కేంద్ర మంత్రి అమిత్ షా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ. 11,400 కోట్లను కేంద్రం ప్రకటించింది. ఆ మరునాడే కేంద్ర మంత్రి అమిత్ షా.. అమరావతికి రావడం ప్రాధాన్యత సంతరించుకొంది.

## బెంజ్ కారు ఉంటే.. అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు?:

మొదటి పేజి తరువాయి




పసుపుకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశానని తెలిపారు. ఐదేండ్లు ఎంపీగా త్రిముఖవ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని పేర్కొన్నారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని, మద్దతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవుతుందని, దాంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. పసుపు దిగుమతులను నియంత్రించాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నానని వెల్లడించారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే.. ఇప్పుడది రెట్టింపయ్యింది చెప్పారు. ఏటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేవలం రాజకీయం కోసం పసుపు బోర్డు కాకపోతే.. వెంటనే దిగుమతులపై నియంత్రణ విధించాలని డిమాండ్ చేశారు. వెంటనే పసుపుకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలన్నారు. 'ఎంపీ అర్వింద్‌కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటే. తాము పసుపు బోర్డు డిమాండ్ చేసే నాటికి ఆయన అసలు రాజకీయాల్లోనే లేరు. కాంగ్రెస్ పార్టీలో ఆయన తండ్రిచాటు బిడ్డగా ఉన్నారు. ఎంపీగా గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని బాండ్ పేపర్‌పై రాసిచ్చిన అర్వింద్.. గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందన్నారు. తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడంతోనే ఆ స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైంది. అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదం. స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది.. పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారు. ఒకవేళ బెంజ్ కారు ఉంటే.. అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు?. ఎందుకు ఇంత వైరాధ్యంతో రకరకాల మాటలు చెబుతున్నారు?. ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలి. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుంది. కానీ అది తన ఘనత అని అర్వింద్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. రైతాంగాన్ని బీజేపీ మోసం చేయడం ఆపేయాలి. స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద కేసీఆర్ ప్రభుత్వం 42 ఎకరాలు కేటాయించారు. ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. జాక్రాన్‌పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించింది. అక్కడ ఎయిర్ పోర్టు తీసుకురావాలని' ఎంపీ అర్వింద్‌ను కవిత డిమాండ్ చేశారు.

## సీఎం గారూ.. అబద్ధాలతో మీ రాజకీయ అవసరం తీరుతుందేమో కానీ.. రైతుల ఆవేదన తీర్చదు..

హైదరాబాద్ :,రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి నిలదీశారు. రైతులందరికీ రుణమాఫీ అయిపోయిందని ప్రచారం చేసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి గారూ.. అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా రైతులు తిరుగుతున్న దుస్థితి మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అబద్ధపు ప్రచారం మీ రాజకీయ అవసరం తీరుస్తుందేమో గానీ.. రైతుల ఆవేదన తీర్చదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ కాలేదంటూ బాధలు చెప్పుకుంటున్న మెదక్ జిల్లా టెక్మల్ మండల రైతుల వివరాలను మీకు పంపిస్తున్నామని తెలిపారు. రుణాలు మాఫీ చేసి ఈ రైతుల కన్నీళ్లు తుడవాలని సూచించారు. ముఖ్యమంత్రి గారూ రుణమాఫీపై మాట నిలుపుకోండి అని హితవుపలికారు. అంతకుముందు ఆదిలాబాద్ జిల్లాలో మరో రైతు ఆత్మహత్య చేసుకోవడంపైనా హరీశ్‌రావు స్పందించారు. ఆదిలాబాద్ జిల్లాలో 24 గంటలు గడవకముందే రుణభారంతో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్యాంకుల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల చావులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నారని నిలదీశారు. రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలిపారు. వరుసగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని.. అలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇప్పటి వరకు మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాడని



హరీశ్‌రావు విమర్శించారు. గతంలో రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టు చేసి, పోలీస్ యాక్ట్ (30 పేరుతో జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కారని విమర్శించారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారని అన్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పులు తెస్తున్నారని.. ఆ అప్పులు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అని మభ్య పెట్టి.. 500 బోనస్ అని మోసం చేసి.. పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ దురవస్థ వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదన్న విషయం, కాంగ్రెస్ పాలకులు పూర్తిగా మరిచిపోయినట్లున్నారని హరీశ్‌రావు అన్నారు. రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి అని విజ్ఞప్తి చేశారు. ఆత్మహత్యలు పరిష్కారం కాదని.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా అందరికీ రుణమాఫీ, రైతు భరోసా, అన్ని పంటలకు 500 బోనస్ హామీలు అమలు చేసే దాకా నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# వేమన విశ్వ కవి,కవితా ఖడ్గ తిక్కన.

## బి .డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 19:** వేమనమహాకవి,మహాయోగి,గొప్ప సంఘ సంస్కర్త అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శ్లాఘించారు. మహా కవి వేమన 374 వ జయంతి కాంగ్రెస్ నాయకులు ఆదివారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వేమన విశ్వ కవి అన్నారు.ఆయన పద్యాలు సార్వజనీనం,సార్వ కాలీనం, సార్వప్రాంతీయం అని కొనియాడారు. సమాజం లోని మూఢాచారాలు , అరాచకాలను, ఆకృత్యాలను, అన్యాయాలను, డాబు దర్పాలను తన కవితా ఖడ్గంతో చీల్చి చెండాడిన కవితా ఖడ్గ తిక్కన అన్నారు. వేమన అచ్చమైన తెలుగు సహజ చాటు కవి.స్థానిక సామెతలు,లోకోక్తులు,జాతీయాలు ఆటవెలది రూపం లో నాట్యం చేస్తాయి.వేమన పద్యాలు ఒక్కొక్కటి ఒక బ్రహ్మాస్త్రం.అటు దేశంలో,ఇటు రాష్ట్రం లో మత,కుల రాజకీయాలు విజృంభిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేమన పద్యాలు,సూక్తులు,ప్రబోధాలు సమాజానికి ఎంతో అవసరమని తులసి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, అమర్, రాజు, ఐచర్ రమణ, ఉత్తన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు. పివిల్. చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు





పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 19:** వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ కోలా ప్రసాద్, పులివెందుల వారి సహకారంతో మాస్టర్ కిషోర్, కిషోర్ డ్యాన్స్ అకాడమీ, కడప వారి చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వస్తావ జానకి వస్తావ జానకి అంటూ సాగే ఈ పాటతో మొదలై రా మచ్చ మచ్చ రా, రాధిక రాధిక రాధిక రాధిక, రా ఓ కత్తి పట్టి రా రొమ్మెత్తి పెట్టి రా దండెత్తి కొట్ట రారా, ఆయుధ పూజ,… తదితెర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు కిషోర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు పరిపాలనా అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గీతా మందిరములో భాగవత ప్రవచనము



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 19:** పులివెందుల పట్టణంలో ఆదివారం సాయంత్రము గీతా మందిరంలో భాగవత ప్రవచనము నిర్వహించారు. అందులో భాగంగా భాగవతము దశమ స్కంధము పూర్వభాగములోని శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతమును ఎత్తుట అనుఘట్టమును అద్భుత వ్యాఖ్యాన సహితంగా ప్రవచనం చేశారు. ప్రవచనకర్తగా వేముల కొత్తపల్లి గ్రామ గౌరవ సర్పంచ్ శ్రీ కొప్పాల గంగరాజు గారు వ్యవహరించారు. ఆయన



ప్రవచనం చేస్తూ ఇంద్రుడు తన త్రిలోక ఆధిపత్యం చేత గర్వం కలిగినటువంటి వాడై తనకు యాగం నిర్వహించలేదని గోపకులపై కోపం పూని భయంకరమైన వర్షాన్ని కురిపిస్తాడు అప్పుడు శ్రీకృష్ణుడు ఆ వర్షం భారీ నుండి గోపకులను గోవులను రక్షించడానికి గోవర్ధనగిరిని ఎత్తి (ఛత్రము) గొడుగులా పట్టుకొని వారిని అందరిని ఆ భయంకర వర్షము భారి నుండి రక్షిస్తాడు.దేవుని నమ్మిన వారికి ఆపద కలుగదని మరొకసారి నిరూపిస్తాడు. ఇంద్రుని యొక్క గర్వాన్ని అణచి హితోపదేశం చేసి పంపుతాడు అని ప్రవచనము చేశారు. ఈ కార్యక్రమంలో భాగవతులు గీతా మందిర కార్యనిర్వాహకులు,భక్తులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర సబ్ జూనియర్ హాకీ విజేత కడప జట్టు



కడప **(కదిలించే వార్త) జనవరి 19:** ఈ నెల జనవరి 17 నుంది 19 వరకు అన్నమయ్య జిల్లా మదనపల్లి లోని బీ.టి కాలేజీ హాకీ మైదానంలో జరిగిన 14 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ బాలుర అంతర్ జిల్లాల హాకీ పోటీలలో కడప జట్టు ప్రధమ స్థానం సాధించి చాంపియన్ గా నిలచింది. డిఫెండింగ్ చాంపియన్ అయిన కడప జట్టు క్వార్టర్ ఫైనల్లో 4-0 కాకినాడ పై నెగ్గి , సెమీఫైనల్ లో తిరుపతి జట్టు పై 6-1 తేడాతో విజయ ఢంకా మోగించి, ఫైనల్లో అనకాపల్లి జట్టు పై హెూరా హెూరీగా పోరాడి నిర్ణీత సమయంలో సమయంలో 1-1 డ్రా కాగా 8 సెకండ్ల షూట్ అవుట్ లో 3-1 తేడాతో కడప జట్టు విజయం సాధించి పలువురి ప్రశంశలు పొందినది. విజయం సాధించిన కడప జట్టు క్రీడాకారులను కోచ్ దివాకర్ మేనేజర్ ఖాదర్ మోహియుద్దీన్ హాకీ కడప జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శేఖర్ , ప్రసిడెంట్ రవి చంద్ర, చైర్మన్ శ్రీనివాసులు ,మరియు కడప జిల్లా సీనియర్ హాకీ క్రీడాకారులు అభినందనలు అలాగే జిల్లా జట్టుకు టీ షర్ట్స్ స్పాన్సర్ చేసిన దాత పిఈటి ప్రవీణ్ కిరణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపి కన్వీనర్లకు ఘన సన్మానం



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 19:** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ మండల కన్వీనర్ లకు మరియు పట్టణ కన్వీనర్ లకు జిల్లా స్థాయి పదవులు పొందిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు ఓతూరు రసూల్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో పులివెందుల మండల అధ్యక్షులు గా నియామకం అయిన భాస్కర్ రెడ్డి, లింగాల మండల అధ్యక్షులు గా బాబు రెడ్డి, వేముల మండల అధ్యక్షులు గా సాంబ శివారెడ్డి, తొండూరు మండల అధ్యక్షులు గా రవీంద్ర రెడ్డి కి, పట్టణ కన్వీనర్ లగా హాల్ గంగాధర రెడ్డి, హఫీజ్ కి జిల్లా స్థాయి పదవులు పొందిన పుష్పనాథ రెడ్డికి, నూరుల్ల, కాల్ల భాస్కర్ కి దుశాల్వాతో సన్మానించడం జరుగింది,ఈ కార్యక్రమంలో వరప్రసాద్ , చిన్నప్ప,జేసియస్ కన్వినర్ లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, సీనియర్ నాయకులు ఏర్వా వెంకట సుబ్బయ్య, నాయకులు గూడూరి గురు ప్రసాద్, బాబయ్య, కో ఆప్షన్ చంద్ర మౌళి, ఎస్సీ నాయకులు కృష్ణ మూర్తి , నాగరాజు,చలపతి ,సోపాల వీరా , సర్వోత్తమ రెడ్డి , వై సి పి యూత్ నవీన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు ?

# ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ లో మౌలిక వసతులు త్వరగా పూర్తి చెయ్యాలి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



సింహాద్రిపురం**(కదిలించే వార్త) జనవరి 19:** సింహాద్రిపురం మండలంలోని కాంబల్లెలో నిర్మించిన ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతుల కు సంబంధించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం కాంపల్లెలో హౌసింగ్ పీడీ రాజారత్నంతో కలిసి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2016- 17 సంవత్సరంలో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పేరుతో 42 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే అప్పట్లో ఇంటి నిర్మాణాలు చాలావరకు పూర్తి కావడంతోపాటు, సిసి రోడ్డు సైతం వేయడం జరిగింది అన్నారు. అనంతరం వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పట్ల నిర్లక్ష్యం కారణంగా నేటికీ లబ్ధిదారులకు వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. కాలనీలో డ్రైనేజీ, త్రాగునీటి సంబంధించి పనులను పూర్తిచేయాలని



ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ నియోజవర్గంలోనే ఓ మోడల్ హౌసింగ్ కాలనీగా తీర్చిదిద్దడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే ఈ ఇండ్లు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ రమణారెడ్డి, ఏఈ వాసుదేవ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డివెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు.

**వేమన స్మారకార్థం దివ్యాంగులకు రెడ్డిసంక్షేమసేవాసంస్థ బ్లాంకెట్స్ (దుప్పట్లు) వితరణ.**



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 19:** ప్రజాకవి, సంఘసంస్కర్త, సమాజంలోని దురాచారాలను రూపుమాపేలా నీతిపద్యాలను వేమనశతక రూపంలో అందించిన మహాకవి యోగి వేమారెడ్డి జయంతి వేడుకలను రెడ్డివెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం ముద్దనూరురోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రెడ్డినాయకులు హాలుగంగాధరరెడ్డి, విశిష్టఅతిథిగా హాజరైన విశ్రాంత డిగ్రీకళాశాల అధ్యాపకులు సారెడ్డిచంద్రశేఖర రెడ్డి తదితరులు యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. అనంతరం రెడ్డివెల్ఫేర్ సొసైటీ సహకారంతో 30మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దేశంగర్వించదగ్గ మహాకవి మన కడపజిల్లావాసి కావడం మనందరి అదృష్టమని, ఆయన ప్రవచించిన నీతిపద్యాలు ప్రతి తెలుగువారి నోళ్ళలో నిత్యం నానుతుంటాయని, ఆయన కీర్తి తెలుగు ప్రజల హృదయాలలో ఆచంద్రతారార్కం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, ఆయన ఖ్యాతి అజరామరమని, ప్రశంసిస్తూ, యోగివేమారెడ్డి విగ్రహాన్ని పులివెందుల పట్టణంలో ఒకప్రధాన



కూడలో ఏర్పాటుచేసి, భావితరాలకు యోగివేమన గొప్పతనాన్ని, వేమనశతక నీతిపద్యాలస్ఫూర్తిని తెలియజేయాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, విశ్రాంతఅధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, హిందూఉపాధ్యాయ సంఘం నాయకులు ఎన్ ఆర్ వి ప్రసాదరెడ్డి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు యడుగూరి శ్రీనివాసరెడ్డి, రెడ్డివెల్ఫేర్ సొసైటీ పులివెందుల నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి, రామాపురం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు

**కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించిన ఆర్సీడిఎస్ రాష్ట్ర అధ్యక్షులు యరపురెడ్డి సురేంద్ర రెడ్డి**



లింగాల **(కదిలించే వార్త) జనవరి 19:** ప్రజాకవి యోగివేమన జయంతిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆర్ సి డి ఎస్ ఆధ్వర్యంలో లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్సీడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, సొసైటీ ప్రతినిధులు యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి పువ్వులతో నివాళులర్పించారు. అనంతరం వారు యోగివేమన జయంతిని కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆర్సిడిఎస్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజాకవి, తాత్వికుడు యోగివేమన తేలికైన పదాలతో అనుభవాలకు అక్షర రూపం కల్పించి అలవోకగా ఆట వెలదులను ఉపయోగించి పద్యాలను రచించి పండిత పామరులు మెప్పించారన్నారు. లోకనీతులు సామాజిక చైతన్యంతో సమాజ మార్పు కోసం ఆరాటపడిన అచ్చమైన తెలుగు కవి యోగి వేమన అని కొనియాడారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్సీడీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, సొసైటీ రాష్ట్ర కార్యదర్శులు ఎద్దుల అర్జున్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, లీలావతి వృద్ధాశ్రమం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి, రెడ్డి ప్రముఖులు పుష్పనాథ రెడ్డి, చప్పిడి కృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రసూల్, రఘునాథ రెడ్డి, మౌళి కొంతమంది ప్రముఖులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రామ్మూర్తి ని వెంటనే అరెస్టు చేయాలి ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ



పరకాల **(కదిలించే వార్త) జనవరి 19:** హనుమకొండ జిల్లా పరకాల మండలం పరకాల పట్టణ కేంద్రంలో మందకృష్ణ మాదిగ పై అనుచితి వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని వెంటనే అరెస్టు చేయాలని పరకాల పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి దండోరా కళాకారుల అనుబంధ సంఘాల నాయకులు ఫిర్యాదు చేయడం జరిగినది. మాల మేధావులు మాల సామాజిక వర్గం సోదరులు వర్గీకరణ పట్ల సానుకూలంగా ఉన్నకానీ వారిని ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తే వాళ్లను కుల బహిష్కరణ చేయాలని హెచ్చరిస్తూ వర్గీకరణకు మద్దతు ఇవ్వడం మాల సమాజానికి సిగ్గుచేటు అయినట్టుగా మాల మాదిగల మధ్య చిచ్చు రగిలిస్తూ మందకృష్ణ మాదిగ పై హత్యాయత్నానికి కొంతమంది మాల స్వార్థపరులను ప్రేరేపిస్తూ ఉసిగొలుపుతున్న పసుల రామ్మూర్తిని వెంటనే అరెస్టుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని రాష్ట్ర బందుకు పిలుపునిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాదిగ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోగిల రవి మాదిగ, మాదిగ కళామండలి జిల్లా కార్యదర్శి రామంచ రాజేందర్ మాదిగ వేల్ప రమేష్ మాదిగలు ఫిర్యాదు చేసారు.

# బంధిరుల మహిళాలు రాణించడం సంతోషకరం



వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 19:** సామాన్య మహిళాలతో సమానంగా బంధిరుల మహిళాలు పోటీల్లో రాణించడం సంతోషకరమని ఎపిఎఫ్ డబ్ల్యు అధ్యక్షురాలు ధరణి కుమారి పేర్కొన్నారు. ఎపి కడప అసోషియేషన్ ఫర్ డెప్ ఆధ్వర్యంలో 7వ సంవత్సర సంక్రాంతి వేడుకలను కడప నగరంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్న బధిర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటిలకు వేంపల్లె ఐఇఆర్టీ యశోధ, టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ హజరైనారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన బంధిర మహిళాలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఐఇఆర్టీ యశోధ మాట్లాడుతూ ప్రతి ఎడాది బంధిర మహిళాలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్యులు లాగే బంధిరుల మహిళాలు కూడ ఆయా రంగాల్లో రాణించడం జరుగుతున్నట్లు చెప్పారు. ముగ్గుల పోటీలో మొదటి స్థానంలో రేణుక, రెండవ స్థానంలో బుజ్జి, మూడవ స్థానంలో రెడ్డి ప్రసన్న వచ్చారు. అలాగే చెన్ బాల్ లో శ్రావణి, బుజ్జి, మైండ్ విన్ లో శ్యామల, గౌరీ, మైండ్ గేమ్ పోటీల్లో శివ నిషిత, సమీర గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ ఉపాధ్యక్షుడు రహంతుల్లా, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు ఇర్ఫాన్, బంధిరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, వెంకట బాల నాగిరెడ్డి, స్పోర్ట్స్ ఫెడరేషన్ అఫ్ డేఫ్ శివ నాగ సంతోష్ పాల్గొన్నారు.

# జన వాసాల్లో పందులు రోగాల బారిన ప్రజలు

**పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు**





ఆత్మకూర్ **(కదిలించే వార్త) జనవరి 19:** జన నివాస ప్రాంతాలకు దూరంగా ప్రత్యేక స్థలాల్లో పందులు పెంచు కోవాల్సింది ఉండగా మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో పదుల సంఖ్యలో ఉన్న పందులను యజమానులు జన వాసాల్లో వదిలిపెట్టగా పందులు చెత్త కుప్పలు, మురుగు కాలువల్లో సంచరిస్తూ రోగాలు వ్యాపింప చేస్తున్నాయని ప్రజలు రోగాల బారిన పడుతున్నామని అధికారులు స్పందించి పందుల యజమానులపై తక్షణమే చర్యలు తీసుకొని పందులను ఇళ్ల మధ్య నుండి దూర ప్రాంతాలకు తరలించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీలోసత్తా



సింహాద్రిపురం **(కదిలించే వార్త) జనవరి 19:** ఈ నెల 17 నుండి 19 వరకు మూడు రోజులు పాటు మదనపల్లిలో హాకీ అసోషియేషన్ అధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ సబ్ జూనియర్స్ విభాగంలో సింహాద్రిపురం మండలం బలపనూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 9 వ తరగతి చదువుచున్న బి. అరవింద్ అనే విద్యార్థి కడపజిల్లా జట్టులో అత్యంత ప్రతిభ కనబరచి మొదటి స్థానం సాధించాడు. నా ఈ విజయంపట్లు పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కె. రామాంజనేయులు రిటైర్డ్ పీఈటి రేణుకా దేవి ప్రోత్సాహం మరువలేనిదని విద్యార్థి పేర్కొన్నాడు. విద్యార్థి విజయంపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాసు, బోధన బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# చెత్త సమస్యకు పరిష్కారం ఇంకెప్పుడు?



చిలమత్తూర్ **(కదిలించే వార్త) జనవరి 19:** మండల కేంద్రంలో మరవకొత్తపల్లి ఎస్సీ కాలనీ వద్ద రోడ్డు ప్రక్కనే ఈ విధంగా చెత్త వేయడంతో కాలనీవాసులు ఆ దుర్వాసన వల్ల అనారోగ్యాలకు గురికావడం జరుగుతుంది ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ అనారోగ్రంతో ఇబ్బందులు పడుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అని గ్రామ ప్రజలు బహిరంగంగా చర్చించు కుంటున్నారు.దీనిపై వెంటనే అధికారులు స్పందించి వీటిని తొలగించ వలసిందిగా కాలనీవాసులు ప్రాధాయ పడుతున్నారు..

# తనకల్లు మండలంలో నగలు చోరీ







తనకల్లు **(కదిలించే వార్త) జనవరి 19:** తనకల్లు మండలం పరిధిలోని మండ్లీపల్లి గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి మల్లికార్జున రెడ్డి ఇంటి నందు దొంగతనం జరిగిందని రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నేర స్థలమునకు కదిరి డిఎస్పి గారు మరియు కదిరి రూల్స్ సిఐ మరియు తనకల్లు ఎస్సై గోపి సందర్శించి నేరస్థలాన్ని పరిశీలన చేసి అదే విధంగా డాగ్స్క్వాడ్ మరియు క్లూస్ టీం అని పిలిపించి విచారణ చేయడం జరిగినది. సదర్ ఇంటిలో 25 తులాల బంగారు మరియు 26 తులాల వెండి ఆభరణాలు మరియు నగదు సుమారు మూడు లక్షల రూపాయలు చోరీకాడినదని రాబడిన ఫిర్యాదు.

# 20 లీటర్ల గుడుంబా పట్టివేత



ఆత్మకూర్ **(కదిలించే వార్త) జనవరి 19:** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో పోలీసులు ఆదివారం ఉదయం ఏడు గంటలకు గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఉదయం ఏడున్నర గంటలకు ఏ పి 36 ఏ ఇ 9792 నెంబర్ గల హీరో హెూండా గ్లామర్ బైక్ పై రాజు పాట్య నాయక్, వయసు 58 సంవత్సరాలు, కులం: లంబాడా గ్రామం రేలకుంట మండలం నల్లబెల్లి అను నతడు ప్రభుత్వం చే నిషేధించబడిన 20 లీటర్ల గుడుంబాను ఆత్మకూరులోని వివిధ గ్రామాలలో సరఫరా చేయుటకు తీసుకెళుచుండగా పోలీసులు పట్టుకుని అతనిపై కేసు నమోదు చేశారు.

# టి యు డబ్ల్యూ జే143 హనుమకొండ జిల్లా కోశాధికారిగా పొగాకుల ప్రభాకర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



హనుమకొండ **(కదిలించే వార్త) జనవరి 19:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 హనుమకొండ జిల్లా కోశాధికారిగా పొగాకుల ప్రభాకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హనుమకొండ జిల్లా ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ఆదేశాలనుసారం నూతన జిల్లా కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిఆర్ లెనిన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి నారాయణ గౌడ్ నియమించారు. హనుమకొండ జిల్లా కోశాధికారిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు అల్లరి నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిఆర్ లెనిన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజు నారాయణ గౌడ్ లకు హనుమకొండ జిల్లా కోశాధికారి పొగాకుల ప్రభాకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు

# రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ

: ప్రెసిడెంట్ గా గౌని సంజీవరెడ్డి, సెక్రటరీగా పుట్లూరు హరిప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ గా కే.శ్రీనివాసమూర్తి, ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక



అనంతపురం,**(కదిలించే వార్త) జనవరి 19:** అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఆదివారం జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గౌని సంజీవరెడ్డి, సెక్రటరీగా పుట్లూరు హరిప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ గా కే.శ్రీనివాసమూర్తి, వైస్ ప్రెసిడెంట్ లుగా టీ. హరిప్రసాద్, ఎస్. చంద్రరేఖ, పి. మూర్తి ప్రసాద్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా పి.నారాయణస్వామి, ఎస్. షాహిద్ అక్రమ్, డి.భరత్ ఎన్నికలలో పోటీ చేయగా, సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, వైస్ ప్రెసిడెంట్ లు, జాయింట్ సెక్రెటరీలను డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, తదితరులు అభినందించారు. జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించారు.



## పాన్ షాపుల తనిఖీ చేసిన ఎస్ఐ వి. గోవర్ధన్





వరంగల్ (కదిలించే వార్త) జనవరి 19: నల్లబెల్లి మండల కేంద్రంలో పాన్ షాప్ లో తనిఖీ చేసిన ఎస్ఐ గోవర్ధన్. గుట్కాలు అంబర్లు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రతి షాప్ ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు వల్ల కలిగే ప్రయోజనాల గురించి దొంగతనాలకు తావు లేకుండా ఉంటుంది రోడ్డుపై జరిగే ప్రమాదాలను గుర్తించవచ్చని తెలపడం జరిగింది. షాపుల ముందు సిసి రోడ్డుపై ఎవరు వాహనాలు నిలపరాదు అని వాటి వల్ల ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా సీసీ రోడ్డుకు అవతల పార్కింగ్ చేయవలెనని నల్లబెల్లి స్ఐ వి. గోవర్ధన్ తెలిపారు.

## కేంద్ర అగ్నిపత్ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతకు ఎయిర్ ఫోర్స్ నందు వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్



పుట్టపర్తి, (కదిలించే వార్త) జనవరి 19: కేంద్ర అగ్నిపత్ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నందు వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నందు క్లర్క్ మరియు టెక్నికల్ కేడర్ సంబంధించిన ఉద్యోగాల భర్తీకి కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేశారు. చివరి తేదీ 27.1.2025. వెబ్సైట్ నందు పరిశీలించుకోవాల్సిందిగా నిరుద్యోగ యువతకు మనవి

## ఆధార్ ప్రత్యేక క్యాంపులు




అనంతపురం (కదిలించే వార్త) జనవరి 19: అనంతపురం : జిల్లాలో అన్ని మండలాలు మరియు మున్సిపాలిటీలో జనవరి నెల కు సంబంధించి ఆధార్ క్యాంపులు జనవరి నెల 21వ తారీకు నుంచి 30వ తారీకు వరకు అన్ని మండలాలలో ఆధార్ క్యాంపులు కండక్ట్ చేయాలని గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దానికి అనుగుణంగా అనంతపురం జిల్లాలో ప్రతి మండలము ప్రతి మున్సిపాలిటీ నందు ఆధార్ క్యాంపుకు సంబంధించి షెడ్యూల్ వేయడం జరిగినది. గ్రామ వార్డు సచివాలయాలలో ఆధార్ సేవా కేంద్రాలు నిర్వహిస్తున్నటువంటి కార్యదర్శులు మరియు కామన్ సర్వీస్ సెంటర్ సి ఎస్ సి కలిపి షెడ్యూల్ వేయడం జరిగినది. మండలాలుమరియు మున్సిపాలిటీలో ఏ ఆధార్కిట్లయితే వర్క్ అవుతున్నాయో వాటికి మాత్రమే షెడ్యూల్ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా అంగడివాని సెంటర్ నందు ఆధార్ క్యాంప్స్ కండక్ట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినది. అంగన్వాడి సెంటర్ నందు క్యాంపు నిర్వహించడానికి అనుగుణంగా లేకపోతే దగ్గరలో ఉన్నటువంటి గ్రామ వార్డు సచివాలయాలలో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. పైన ఇచ్చినటువంటి గూగుల్ షీట్ నందు కేవలం మ్యాపింగ్ మాత్రమే చేయడం జరిగినది. మండల్ లెవల్లో మీటింగ్ జరిగిన తర్వాత ఏ రోజు ఎక్కడ క్యాంపు కండక్ట్ చేయాలో డేట్స్ మండల స్థాయి అధికారులు అప్డేట్ చేసుకోవాలి. ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ కు చెందినటువంటి సిడిపిఓలు, సూపర్వైజర్లు. గ్రామ వార్డు సచివాలయంలో ఆధార్ సేవా కేంద్రాలు నిర్వహిస్తున్నటువంటి కార్యదర్శులు, వీఎల్ఈలు ఒక కోఆర్డినేషన్ మీటింగ్ కండెక్ట్ చేసేసి డేట్స్ గూగుల్ సీట్ నందు అప్డేట్ చేయవలెను. గూగుల్ సీట్ నందు మరియు సిఎస్సి డిపార్ట్మెంట్ కు చెందినటువంటి కాంటాక్ట్ నెంబర్స్ కూడా అప్డేట్ ఇవ్వడం జరిగినది. డేట్స్ అప్డేట్ అయిన తర్వాత మంగళవారం నుంచి ఆధార్ క్యాంపులు స్టార్ట్ చేయవలెను. ప్రతి పిల్లవాడికి రిమార్క్స్ కచ్చితంగా మెన్షన్ చేయాలిలని తెలిపారు.

## ఘనంగా అంబికా చౌడయ్య జయంతి...



కనేకల్ (కదిలించే వార్త) జనవరి 19: కణేకల్ మండల కేంద్రంలో బెస్త కులస్థులు ఆధ్వర్యంలో జరిగిన అంబికార చౌడయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు పూలమాలతో బెస్త కులస్తులు ఘనంగా సత్కరించారు శ్రీ చిక్కనేశ్వర టెంపుల్ దగ్గర నుండి అంబికార చౌడయ్య చిత్రపటాన్ని ఊరేగించారు అలాగే టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## యోగి వేమనకు ఘన నివాళి

**మానవుని హీన స్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేసిన మహనీయుడు**

**స్త్రీల గురించి సాంప్రదాయవాది జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి, (కదిలించే వార్త) జనవరి 19: మానవుని హీన స్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేసిన మహనీయుడుప్రజా కవి యోగి వేమన అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు.శ్రీ యోగి వేమన జయంతిని పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లోఆదివారం ఉదయం జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత యోగి వేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పూల మాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారధి, జిల్లా టూరిజం ప్రతినిధి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు జాతిని, తెలుగువారి కీర్తిని దశదిశలా తీసుకెళ్లిన మహాకవి యోగి వేమన అని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను తన పద్య రూపంలో రచించి ప్రజా కవిగా గుర్తింపబడ్డారని పేర్కొన్నారు. ముఖ్యంగా "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగువారు ఉండరని, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగు వారు ఉండరని లోకోక్తి ఉందని తెలిపారు. వేమన కవి రచించిన పద్యాలకు ఉన్న ప్రజాదరణ మాటల్లో చెప్పలేమన్నారు. ప్రజాకవి వేమన పద్యాల తెలుగు సాహిత్యం 17 శతాబ్దంలో రచించబడినప్పటికిని నేటి సామాన్య ప్రజానీకం నోటి వెంట పద్యాలు పలకరించిన ఘనుడు మన యోగి వేమన కవి అని అభివర్ణించారు. తెలుగు గడ్డపై 1367 సంవత్సరం జనవరి 14 న గుంటూరు జిల్లా కొండవీడులో జన్మించి .శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం లోని కటారుపల్లిలో యోగివేమన జీవ సమాధి అయినట్లు తెలిపారు. యోగి వేమన జీవ సమాధి కాలము నుండి ప్రస్తుతం వరకు కూడా ఆ ప్రాంత ప్రజలు సమాధి వద్ద అఖండ జ్యోతిని వెలిగించడం జరుగుతున్నదని తెలిపారు. వేమన పద్యాలు లోక నీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాలలో పద్యాలన్నీ ఆట వెలది చందంలోనే చెప్పాడు. వేమన పద్యాల సందేశాలను నేటి యువతతో పాటు భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు, కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ విభాగాల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎమ్ ఎమ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నవోదయ కాలనీ

### ముస్లిం మైనార్టీ మహిళా కమిటీ ఏర్పాటు



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 19: అనంతపురం నగరంలో ప్రతి వార్డులో ముస్లిం మైనార్టీ మహిళలను బలోపేతం చేస్తున్నాం ఐ ఎమ్ ఎమ్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పథకాల గురించి వాగ్దానాలు చేసి నాయకులు గెలిచిన తర్వాత మర్చిపోతున్నారు తప్పుడు వాగ్దానంతో మైనార్టీలకు మోసం చేయకండి మీకు నమ్మి ఓటు వేసినందుకు మీకు చేతనైతే మైనార్టీల అభివృద్ధి చేసి చూపించండి అంతేకానీ ఓటు బ్యాంకుగా వాడుకోకండి ముస్లిం మైనార్టీ పిల్లలు చదువుకొని ఉద్యోగులు లేక చాలా ఇబ్బందులు పడుతూ చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు విరు కూడా ఆర్థికంగా ప్రభుత్వం సహకరించాలి ఐఎం ఎం ఎల్లవేళలా అండగా ఉంటుంది ఉద్యమ రూపంగా తీసుకువెళ్లి న్యాయం చేసే విధంగా చేస్తాం ఇప్పటి ప్రభుత్వం టిడిపి మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తామని ప్రకటించారు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాలు పెన్షన్లు దులను పథకం లోన్స్ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తామని మీకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాల అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామని ఐ ఎం ఎం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలిపారు.

## జిల్లా నుండి మరింత మంది క్రీడాకారులు

# జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 10కె రన్ మరియు 5కె వాక్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచు ఫెర్రర్, తదితరులు..**

అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 19: అనంతపురం జిల్లా నుండి మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ఫిట్నెస్ పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 రన్ మరియు 5 వాక్ యొక్క మూడవ




ఎడిషన్ జనవరి 2025 కార్యక్రమాన్ని నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి పచ్చ మరియు ఆరెంజ్ జెండాలు ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అనంతపురంలో 10%ఖ% రన్ మరియు 5%ఖ% వాక్ యొక్క మూడవ ఎడిషన్ జనవరి 2025 కార్యక్రమాన్ని జరుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే విదేశాల నుండి స్పెయిన్, మరియు అబ్రాడ్ నుండి వచ్చిన వారికి అనంతపురం జిల్లా తరఫున అభినందనలు తెలుపుతున్నానన్నారు. అలాగే ఇక్కడ ఈ




పోటీలో పాల్గొంటున్నటువంటి యువతీయువకులకు, అలాగే ఇక్కడ వచ్చినవారు శారీరకంగా వయసు పైబడిన కూడా మానసికంగా




యుక్త వయసు కలిగిన వారిగా ఉన్నారని, ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వారికి ధన్యవాదములు తెలిపారు. అలాగే ముస్సోరీ ప్రాంతంలో కలెక్టర్ గా శిక్షణ తీసుకునే సమయంలో ఇలాంటి పోటీల్లో 11వ స్థానంలో నిలిచానని, కానీ ఈ రోజున చిన్న గాయం కారణంగా ఈ పోటీలో పాల్గొన్న లేకపోతున్నానని, ఈ పోటీలలో జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డిటి, పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ శాఖల వారు




అందించిన సహాయసహకారాలకు అభినందనలు తెలుపుతూ ఈకార్యక్రమానికి విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచు ఫెర్రర్ ఫెర్రర్ మాట్లాడుతూ... పదవ ఆల్ట్రా ఫెర్రర్ రన్నింగ్ వారమని పది సంవత్సరాల క్రితం ఒకరితో ప్రారంభమై ఈ రోజున ఇంతమంది రన్నర్స్ రావడం చాలా సంతోషంగా ఉందని, అలాగే గతంలో స్పైనిష్ నుండి ఎక్కువ మంది రన్నర్స్ రావడం జరుగుతుండేదనికానీ ఇప్పుడు అనంతపురం జిల్లా నుంచి చాలామంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం శుభ పరిణామం అని అన్నారు. అనంతపురం జిల్లా నుంచి ఎక్కువమంది రావాలని కోరుకుంటున్నామని, అలాగే ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడానికి సహకరించిన జిల్లా యంత్రాంగానికి, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 10 రన్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కలెక్టరేట్ నుంచి అనంతపురం స్పోర్ట్స్ విలేజ్ వరకు పోటీలో పాల్గొని విజయవంతంగా పరుగును పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శ్రీనివాస రెడ్డి, ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విషా ఫెర్రర్, ఆర్డీటీ చైర్పర్సన్ తిప్పేస్వామి, మరియు జువాన్ మాన్యుయేల్ వియెరా (అల్టరన్నర్), వివిధ దేశాల నుంచి వచ్చిన రన్నర్స్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రి గా ప్రకటించండి.

**లోకేష్ తో పాటు ఎస్సీ ఎస్టీ , మైనార్టీ వారిని ఉప ముఖ్యమంత్రులు గా చేయండి.**

**కూటమి ప్రభుత్వంకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ( ఆర్ పి ఎస్ ) వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.**

అనంతపురం(కదిలించే వార్త) జనవరి 19: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సామాజిక న్యాయం గురించి పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. ప్రతి అంశం లోను బీసీ లకు పెద్ద పీట వేసాం అని ఊక దంపుడు ఉపన్యాసాలు, ప్రకటనలు, మీడియా చర్చలు జరుపు తున్నారు. రాజ్యాంగం ప్రకారం సామాజిక న్యాయం అంటే మెజారిటీ ప్రజలకు మెజారిటీ వాటా ధక్కాలి, ముక్యంగా అధ్రప్రదేశ్ చరిత్ర లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కానీ విభజన ఆంధ్రప్రదేశ్ లో కానీ 56%శాతం ఉన్న బలహీన వర్గాల ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం రాజకీయ పార్టీల కర్తవ్యం. ఎందుకంటె గత 75సంవత్సరాలనుండి ముఖ్యమంత్రులు కావడానికి బలహీన వర్గాల ఓట్లు మీకు ఉపయోగ పడ్డాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మెజారిటీ స్థానాలు గెలిచి అధికారం చేపట్టడానికి కారణం బలహీన వర్గాలకు చెందిన ఓట్లు కీలకం ఇలాంటి తరుణంలో చంద్రబాబు నాయుడు గారు నాలుగు సార్లు ముఖ్యమంత్రి కావడానికి ఎంతో ఉపయోగ పడ్డ బలహీన వర్గాలు ఇప్పుడు వారి ఋణం తీర్చుకొనే అవకాశం చంద్రబాబు కు వచ్చింది. ఎందుకంటె అయన వయసు పైబడి పాలన



కోసం సమయం కేటాయించ లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో లోకేష్ గారిని ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వండి అని ఆ పార్టీ నేతలు బాబు గారి పైన ఒత్తిడి తీసుకోని రావడం జరుగుతుంది. ఇలాంటి తరుణం లో ఇప్పటికే కాపు సామాజిక వర్గానికి చెందిన పవన్ కళ్యాణ్ గారు ఉప ముఖ్యమంత్రి గా ఉన్నారు. ఇప్పుడు నారా లోకేష్ గారికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తే బాగుంటుంది. ఎందుకు అంటే తెలుగు దేశం పార్టీ పునాదులు బీసీ ఓట్ల పై ఆధారపడి ఉన్నాయి. అలాంటి పార్టీ కోసం బలహీన వర్గాలు ఎన్నో త్యాగాలు కూడా చేసారు. ఎందరో ప్రాణ లు సైతం పోగొట్టుకున్న కొని పార్టీ కోసం ప్రాణ త్యాగం కూడా చేశారు. తెలుగు దేశం పార్టీ కోసం ఎక్కువ నష్ట పోయింది కూడా బలహీన వర్గాల ప్రజలే కాబట్టి వారి ఋణం ఇలాంటి సమయం లో తీసుకొనే అవకాశం తెలుగు దేశం పార్టీ కి వచ్చింది. అందుకే చంద్రబాబు గారు ముఖ్యమంత్రి పదవి ని బలహీన వర్గాల కు అప్పగించి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గం వారికీ ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి అపుడు మీ పార్టీ, మీరు సామాజిక న్యాయం అమలు కోసం ముందుకు వచ్చినట్లు. ఆ విధమైన నిర్ణయం చంద్రబాబు తీసుకొని చరిత్ర సృష్టించాలని, ఇప్పటికే బాబు గారు అనేక రికార్డ్ లు సృష్టించారు, ఇది కూడా బాబు కే సాధ్యం అవుతుంది అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు కూటమి ప్రభుత్వంకు, తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీ ల అధ్యక్షులకు కూడా విన్నపం చేయడం జరుగుతుంది. రాష్ట్రం లో వెంటనే బలహీన వర్గాల కు చెందిన అభ్యర్థి ని ముఖ్యమంత్రి గా ప్రకటించాలని అపుడే సామాజిక న్యాయం అమలు జరిగింది అని మేము భావిస్తాం.

# యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం, వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం భాగ్యంగా భావించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.**

అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 19: శ్రీ యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం, వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం భాగ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం జిల్లా పర్యాటకశాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాకవి, సంఘసంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులను జిల్లా కలెక్టర్ అర్పించారు

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**


గతంలో కడప యోగి వేమన యూనివర్సిటీ నందు కొన్ని కార్యక్రమాలు, పనులు చేయడం జరిగిందని, తన వంతు బాధ్యతగా చేశానని, అయితే ఇక్కడ ఉన్నటువంటి కవి, రచయిత ఏలూరు యంకన్న ప్రసంగం ద్వారా యోగివేమన గురించి ఇంకా చాలా







విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. యోగి వేమన చెప్పిన పద్యాలలో నాలుగు వాక్యాలుగా ఉండి చివరన విశ్వదాభిరామ వినురవేమ అనుపదం వచ్చినట్లు ఉంటాయని, అలాగే కర్ణాటకలో సర్వజ్ఞ కూడా నాలుగు మాటలను నాలుగు పదాలుగా ఏర్పడి చివరన సర్వజ్ఞ అని ఉంటుందని, ఇలా కవులు మంచి మాటలను ఎలా పంచాలో ప్రజలకు అర్థం అయ్యే భాషలో, వాడుక భాషలో ఊహాత్మకంగా యోగి వేమన ప్రజలకు చేరవేయడం జరిగిందని తెలిపారు. యోగివేమన చెప్పిన పద్యాలు, మాటలు చేతిరాతతో కాకుండా ప్రజల నోటి మాటలతో ఒకరి ద్వారా ఇంకొకరికి చిరకాలం గుర్తుండిపోయేలా చేశారన్నారు. సాహిత్యంలో కూడా మూడు యుగాలు ఉన్నాయని, ఆదియుగము, మధ్యయుగము, ఆధునిక యుగము ఉన్నాయని, ఇందులో ఆదియుగములోని సాహిత్యము మధ్యయుగంలో ఉన్నటువంటి ప్రజలకు అందరికీ అర్థమయ్యే విధంగా లేకపోవడంతో జ్ఞానార్జన చేసుకోవడానికి మధ్యయుగంలో యోగివేమన లాంటి కవులు ద్వారా వారు సులభమైన వాడుక భాషలో, పల్లె పల్లెలలో ఉపయోగపడే విధంగా విప్లవం తీసుకువచ్చారని తెలిపారు. అలాంటి యోగివేమన మన



రాష్ట్రంలో పుట్టడం, వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం, భాగ్యంగా భావిస్తామన్నారు. అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లా నందు వారి సమాధి గర్వకారణమని తెలిపారు. శ్రీ యోగి వేమన పద్యాలు మారుమూల గ్రామాలలోని ప్రజలు రోజువారీ పనులు చేసేటప్పుడు, మేకలను గొర్రెలను మేపే సమయంలో, ఆవులు కడిగేటప్పుడు, పొలానికి వెళ్లేటప్పుడు ఒకరికొకరు తోడుగా ఒకటిని ఒకరు ఉత్సాహపరిచే పద్యాలను పాడుకుంటూ గడిపే విధంగా యోగివేమన పద్యాలు ఉంటాయని తెలిపారు. 500 సంవత్సరాల పద్యాలు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయని, వీటిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత తమపై ఉందని, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దాదాపు 500 పుస్తకాలు ఉన్నాయని, ఆ పుస్తకాలలో పురాతన చరిత్ర, ఇతిహాసాలతో విషయాలు ఉన్నాయని, ఈ పుస్తకాలకు నెంబర్లు వేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక లైబ్రరీని తయారుచేసి వాటిలోని విషయాలు తెలుసుకుని, మిగతా వారికి తెలియజేసి మన సంస్కృతి, మన భాషను, మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని, మన ఊరిని బాగుపరిచే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా కవులు ఏలూరు యంకన్న యోగి వేమన చెప్పిన పద్యాలు, ఉపన్యాసం అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం ద్వారా నిర్వహించే కొన్ని కార్యక్రమాలలో యోగివేమన గురించి మాట్లాడే అవకాశం కల్పించడం జరుగుతుందని, తద్వారా



ప్రజలకు భావితరాల వారికి యోగిని వేమన గురించి వారి పద్యాల గురించి తెలియజేసే విధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ అలెగ్జాండర్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, భారత జాతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ సంస్థ సభ్యులు, కవులు ఏలూరు యంకన్న, శ్రీనివాసరెడ్డి, మధుర శ్రీ, కృష్ణమూర్తి, అప్ప స్వామి, రామ్మోహన్ రెడ్డి, రియాజుద్దీన్, కమ్మదూర్ నబి రసూల్, నాగభూషణం, సూర్యనారాయణ రెడ్డి, రషీద్ కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓ దినపత్రికలో ప్రచురితమైన వార్త లో నిజం లేదన్న జిల్లా ఎస్పీ



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 19:** జిల్లాలో జరుగుతోన్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య ( పి ఎం టి , పి ఈ టి )పరీక్షలకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితి ఉన్నా అనుమతించడం లేదంట ఓ దినపత్రికలో ప్రచురితమైన వార్తలో నిజం లేదని జిల్లా ఎస్పీ జగదీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022 సంవత్సరం నవంబర్ 28 తేదీన ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు విడుదల చేసిన నోటిఫికేషన్ 6 వ పేజీ రోమన్ అంకె 2 వ పేరాలో దరఖాస్తు చేసుకోవాల్సిన అభ్యర్థుల వయస్సుకు సంబంధించి పేర్కొనబడిందన్నారు. ఈ నోటిఫికేషన్ వెలువడాక 23-12-2022 వ తేదీన ప్రభుత్వం జి.వో నంబర్ 155 విడుదల చేసిందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన సదరు జి.ఓ నంబర్ 155 నిబంధనల మేరకే జిల్లాలో ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన కానిస్టేబుల్ అభ్యర్థులకు పారదర్శకంగా దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయన్నారు. అభ్యర్థులకు వయస్సు, తదితర విషయాలపై ఏవేని సందేహాలు ఉంటే ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు విడుదల చేసిన నోటిఫికేషన్ ను మరియు జి.వో నంబర్ 155 ల ద్వారా నివృత్తి చేసుకోవచ్చని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఆప్కో షోరూమ్ ను,లేపాక్షి హస్తకల విక్రయ శాలను పరిశీలించిన మంత్రి సవితమ్మ

చేనేత వస్త్రాలు ధరించి చేనేతను కష్టాల నుండి విముక్తి చేద్దాం .







లేపాక్షి **(కదిలించే వార్త) జనవరి 19:** తిరుపతి నగరంలో ఆప్కో షోరూమ్ ను , లేపాక్షి హస్తకళా విక్రయ శాలను తనిఖీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత షో రూమ్ లోని అన్ని వస్త్రాలను పరిశీలించారు. ఏ యే వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అమ్మకాలు రోజూ ఏ మేర జరుగుతున్నాయని ఆరా తీశారు. కస్టమర్లతో హుందాగా వ్యవహరించాలని అక్కడి సిబ్బందికి మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు .చేనేత వస్త్రాలు ధరించి చేనేతను కష్టాల నుండి విముక్తి చేద్దాంమని మంత్రి సవితమ్మ తెలిపారు .ఈ సందర్భంగా షో రూమ్ లో చేనేత వస్త్రాలును కొన్న మంత్రి సవిత ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఈసారి జీడీపీ 6.4 శాతమే.. భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు

## గతంలో 7 శాతంగా అంచనా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతం గా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

**ఒడిదొడుకులు**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు, విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.

# అంచనాలకుమించి రాణించిన ఇన్ఫోసిస్

దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు. కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు. గత త్రైమాసికంలో 5,591 మంది ఉద్యోగులు జతయ్యారు. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 3,23,379కి చేరుకున్నారు. ప్రస్తుతేడాది 15 వేల మంది ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని, వీరితోపాటు 20 వేల మంది ఫ్రెషర్లను సైతం తీసుకోబోతున్నది.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు

# సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.

# మూడో రోజూ లాభాలే 77 వేల మార్క్ దాటిన సెన్సెక్స్

అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగిరావడంతో పాటు మదుపర్లు కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో సూచీలు వరుస లాభాలను అందుకుంటున్నాయి. ఈ వారంలో తొలి రోజైన సోమవారం భారీ నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నుంచి లాభాల బాట పట్టాయి. ఈ రోజు (గురువారం) కూడా లాభాల్లోనే కదలాడాయి. ఇండెక్స్‌లో హెవీ వెయిట్ షేర్లు లాభపడుతుండడం సూచీలపై సానుకూల ప్రభావం చూపిస్తోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో సాగుతున్నాయి బుధవారం ముగింపు (76, 724)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 600 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. 77, 319 వద్ద గరిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కొద్దిగా దిగి వచ్చినప్పటికీ లాభాల్లోనే కొనసాగింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77, 042 వద్ద రోజును ముగించింది. మళ్లీ 77 వేల మార్క్‌ను దాటింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలతో రోజును ప్రారంభించింది. చివరకు 98 పాయింట్ల లాభంతో 23, 311 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎల్ అండ్ టీ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, ఇండియన్ బ్యాంక్ షేర్లు లాభాలు అందుకున్నాయి. ఒరాకిల్ ఫిన్‌సర్వ్, కల్యాణ్ జువెల్లర్, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాలను మూట్టగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 584 పాయింట్ల లాభం ఆర్జించింది. బ్యాంక్ నిఫ్టీ 527 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.55గా ఉంది.

# బలమైన శక్తిగా వైసీపీ యువజన విభాగం

పోరాటాలతోనే నాయకత్వం బలోపేతం

కూటమి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలి


ప్రజావ్యతిరేక విధానాలపై గళం విప్పాలి

కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం

సోషల్ మీడియాను మరింత యాక్టివేట్ చేయండి

వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు

వైసీపీ యువజన విభాగం నేతలతో సమావేశం




అనంతపురము, **(కదిలించే వార్త) జనవరి 19:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా యువజన విభాగం బలమైన శక్తిగా తయారు కావాలని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే నాయకత్వం బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ఆదివారం కోర్టు రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో వైసీపీ



యువజన విభాగం అనంతపురము జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనంతపురం నగర పరిధిలోని యువజన విభాగం నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి పార్టీకి అనుబంధ సంఘాలు ఎంతో కీలకమని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీల అమలులో చేతులెత్తేసిందని అన్నారు. రాజకీయాల్లో ఉన్న వారెవరైనా ప్రజల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. వైఎస్ఆర్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. పార్టీకి యువజన విభాగం సైన్యంలా పని చేయాలన్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరితోనూ వ్యక్తిగత విభేదాలు పెట్టుకోవద్దని, అందరూ సమిష్టిగా ఐకమత్యంతో వెళ్లాలని తెలిపారు. పార్టీ అధిష్టానం నుంచి ఒక పిలుపు వస్తే ఆ సందేశాన్ని ప్రతి గడపకు చేర్చాలన్నారు. ఇందులో భాగంగా సోషల్ మీడియాను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రభుత్వంలో జరుగుతున్న దురాగతాలు, అన్యాయాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియజేయాలన్నారు. కూటమి నేతల్లో అప్పుడే విభేదాలు వచ్చాయని, ప్రతి విషయంలోనూ అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. చివరకు స్టోర్ డీలర్‌షిప్ విషయంలోనూ వాళ్లలో వాళ్లే కొట్లాడుకుంటున్నారన్నారు. వైఎస్ జగన్ సీఎంగా ఉండి, వైసీపీ అధికారంలో ఉంటే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందేవని గుర్తు చేశారు. కానీ ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదన్నారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. తాను యువకుడిగా ఉన్న సమయంలోనే ఆర్ట్స్ కళాశాల, ఎస్కేయూలో నాయకుడిగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. యువజన విభాగంలోని ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలకు మెరుగుపర్చుకోవాలని తెలిపారు. బలమైన ప్రతిపక్షంగా ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు యువతను సమీకరించి పోరాటాలు చేయాలని తెలిపారు. పార్టీలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తనతో పాటు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ మరోసారి వైఎస్ఆర్‌సీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా, వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే ధ్యేయంగా ముందుకు సాగుదామన్నారు. త్వరలోనే యువజన విభాగం జిల్లా, నియోజకవర్గ, నగర కమిటీల నియామకం పూర్తవుతాయని తెలిపారు. ఆ తర్వాత అన్ని స్థాయిల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడదామని అన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో అందరూ కలిసి యువజన విభాగాన్ని బలోపేతం చేద్దామన్నారు. సమావేశంలో వైసీపీ యువజన నాయకులు శ్రీనివాస్ గురుదత్తా, లోక్‌నాథ్‌రెడ్డి, బుల్లే నాగార్జున, డివిజన్ల వారీగా నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 22న అనంతలో డాకూ మహారాజ్ విజయోత్సవ సభ

బాలక్రిష్ణ అభిమాన సంఘాలతో

కలిసి వెల్లడించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

25వేల మందితో విజయోత్సవ

సభ ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అభిమానులు సంయనం పాటించాలని విజ్ఞప్తి

వరుసగా 4చిత్రాలు వంద కోట్ల గ్రాస్

సాధించిన హీరో బాలక్రిష్ణ.. గౌస్ మోద్దీన్

సంక్రాంతి అంటే బాలక్రిష్ణ,

బాలక్రిష్ణ అంటే సంక్రాతి.. జగన్



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జనవరి 19:** అనంతపురం వేదికగా సినీ నటుడు హీరో నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ చిత్ర విజయోత్సవ సభ జరగనుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు. ఇవాళ బాలకృష్ణ అభిమాన సంఘాలతో కలిసి ఆయన ఈవెంట్ కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీనగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో ఈవెంట్ జరగనుంది. గతంలో ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ పెద్ద ఎత్తున నిర్వహించాలని ఏర్పాట్లు చేశారు. తిరుపతిలో సంఘటన నేపథ్యంలో ఈవెంట్ ను రద్దు చేశారు. అయితే తాజాగా చిత్రం



ఘనవిజయం సాధించడంతో విజయోత్సవ సభను అనంతపురం వేదికగానే నిర్వహించాలని చిత్ర యూనిట్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అనంతపురంలో పెద్ద ఎత్తున సాగుతున్న ఏర్పాట్లను బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మోద్దీన్, ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ వ్యవసాయ అధ్యక్షుడు జగన్, నగర అధ్యక్షుడు శ్రీదర్ లతో కలిసి ఏర్పాట్లను దగ్గుపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించాలనుకున్నామని... కానీ తిరుపతి ఘటన నేపథ్యంలో అది రద్దైందన్నారు. ఇప్పుడు తాజాగా 25 వేల మంది వరకు ఈ విజయోత్సవ సభను అనంతపురంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పోలీసులు, చిత్ర యూనిట్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అభిమానుల సంయనం పాటిస్తూ.. ఈవెంట్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మాట్లాడుతూ వరుసగా నాలుగు చిత్రాలు 100 కోట్లకు పైగా గ్రాస్ సాధించిన ఏకైక హీరో నందమూరి బాలకృష్ణ అన్నారు. ఇక్కడ విజయోత్సవ నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. రేపటితో 150 కోట్ల గ్రాస్ ఈ సినిమా దాటుతుందని.. విజయోత్సవ సభను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు జగన్ మాట్లాడుతూ సంక్రాంతి అంటే బాలకృష్ణ... బాలక్రిష్ణ అంటే సంక్రాంతి అని అన్నారు. సంక్రాంతికి మరో భారీ హిట్ ఇచ్చిన బాలకృష్ణ రాయలసీమపై ప్రత్యేక అభిమానంతో అనంతపురంలోని ఈవెంట్ నిర్వహించాలని అనుకున్నారని చెప్పారు. ఈవెంట్ ను గ్రాండ్ సక్సెస్ చేసేందుకు అభిమాన సంఘాలు, అభిమానులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి, బుక్కరాయసముద్రం మాజీ జడ్పీటీసీ రామలింగ రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారాం, నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయర్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైఫుద్దిన్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, ఫ్యాన్స్ చిరంజీవి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, టిడిపి నాయకులు ధరూర్ ఓబుల్ నాయుడు, అమర్నాథ్, గన్నె రఘు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 100మంది పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతుల మీదుగా కుట్టు మిషన్ల పంపిణీ

రోటరీ క్లబ్ సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి కూడా సహకారం అందించాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి






అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జనవరి 19:** పేద మహిళలు ఉపాధి పొందుతూ... ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ అనంతపురం కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ బాలకోటిరెడ్డి హాజరయ్యారు. ఆదివారం ఉదయం అనంతపురం క్లబ్ ఆవరణంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతుల మీదుగా వందమందికి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మహిళలకు కుటుంబ సభ్యులు అడిగి వారి ఆర్థిక పరిస్థితి కుటుంబ విషయాలను అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు ఎన్నో కుటుంబాలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు, పోలియో నిర్మూలనకు ఆ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కుల,మత బేధం లేకుండా ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో రోటరీ క్లబ్ సభ్యులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పేద మహిళలకు ఆర్థిక సాయం మాత్రమే కాకుండా వారు ఉపాధి పొందే విధంగా అనేక కార్యక్రమాల చేపడుతున్నారన్నారు. అయితే రోటరీ క్లబ్ సేవలు అనంతపురం జిల్లా సర్వజనాస్పత్రి వంటి చోట్ల కూడా ఉంటే చాలా బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రోటరీ క్లబ్ సంస్థ ఆ దిశగా ఆలోచించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అనంతపురం అధ్యక్షుడు భవాని రవికుమార్, సెక్రటరీ జిల్లా హర్ష, సభ్యులు మేడా అరవింద్, తస్కిన్ కౌర్, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి మంచి రోజులు!

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విషయానికి వద్దాం. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో తెలుగుదేశం%-జనసేన చేయి చేయి కలిపి నడవడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నిలదొక్కుకుని బలపడాలంటే కేంద్ర సహకారం పూర్తిగా అవసరం. ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువిడుపులతో వ్యవహరిస్తున్నారు. కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నారు. ఫలితంగా రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. తాజాగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిలబెట్టడానికి 11 వేల కోట్లకు పైగా ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. పోలవరం ప్రాజెక్టు కూడా సజావుగా పూర్తికావడానికి అవసరమైన ఆర్థిక సహాయం చేయడానికి కేంద్రం ముందుకు వచ్చింది. ఈ మూడు అంశాలకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉదారంగా వ్యవహరించారని చెప్పవచ్చు. కేంద్రంలో మోదీ సర్కార్ మూడవ పర్యాయం అధికారం చేపట్టడంలో తెలుగుదేశం పార్టీ మద్దతు కీలకం. అలా అని తనకు లభించిన అవకాశాన్ని కేంద్రంపై పెత్తనం చేయడానికి కాకుండా రాష్ట్రానికి ప్రయోజనాలు పొందడానికి ఉపయోగించాలని చంద్రబాబు నిర్ణయించుకోవడం ఆయన పరిపక్వతకు నిదర్శనం. గతంలో కేంద్రంతో విభేదించినందున ఏం జరిగిందో ఆయనకు తెలుసు కనుక వాజపేయి సర్కారుకు బేషరతుగా మద్దతు ఇచ్చినట్టుగానే ఇప్పుడు మోదీ సర్కారుకు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి లోక్‌సభలో 16 మంది సభ్యులు ఉన్నారు. ఈ మాత్రం సంఖ్యా బలాన్ని సమకూర్చుకోవడం మోదీ ప్రభుత్వానికి కష్టం కాదు. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకునే చంద్రబాబు.. కేంద్ర ప్రభుత్వానికి తన విధేయతను ప్రకటించారు. ప్రస్తుతానికి చంద్రబాబు అవసరం ప్రధాని మోదీకీ, మోదీ అవసరం చంద్రబాబుకు ఉంది. జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బీజేపీ పెద్దలతో సత్సంబంధాలు ఉన్నందున మూడు పార్టీల మధ్య సఖ్యత సజావుగా సాగుతోంది. ఈ సఖ్యత మునుముందు కూడా ఇలాగే కొనసాగితే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించవచ్చు. ఇప్పుడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి కూడా భారీ ఆర్థిక ప్యాకేజీ లభిస్తున్నందున ఇందులో సందేహపడాల్సింది ఏమీ లేదు. అయితే ఈ సఖ్యతను చెడగొట్టడానికి ప్రయత్నిస్తున్న శక్తులను విస్మరించకూడదు. పొత్తులో ఉన్న భాగస్వామ్య పార్టీలు సొంతంగా ఎదగాలని ప్రయత్నించడం సహజం. ఈ ప్రయత్నంలో భాగస్వామ్య పక్షాల మధ్య పొరపొచ్చాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతాయి. భాగస్వామ్య పక్షాల మధ్యనే కాదు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజల మధ్య అపోహలు సృష్టించే ప్రయత్నాలు కూడా జరుగుతాయి. 2019కి పూర్వం చంద్రబాబు ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణం కోసమే డబ్బంతా ఖర్చు చేస్తోందని ప్రచారం చేసి ఇతర ప్రాంతాల ప్రజల్లో అమరావతిపై వ్యతిరేకతను పెంచారు. ఇప్పుడు మళ్లీ అవే ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. వివిధ రూపాలలో ఉన్న మారీచులు రాజధాని అమరావతిపై విషం చిమ్మడం మొదలుపెట్టారు. లక్ష కోట్లతో రాజధాని నిర్మించడం అవసరమా? అని అసంబద్ధ వాదనలు మళ్లీ తెర మీదకు తెస్తున్నారు. ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ఏమిటి? అని విష ప్రచారాన్ని మళ్లీ మొదలెట్టారు. ఈ క్రమంలో వాస్తవాలకు పాతర వేస్తున్నారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్ నుంచి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పూలింగ్ కింద ఇచ్చిన భూములే పెట్టుబడిగా అమరావతి నిర్మాణం జరుగుతోంది. ఇప్పుడు కేంద్రం కూడా పది వేల కోట్లకు పైగా గ్రాంట్‌గా ఇవ్వబోతోంది. తన నిర్మాణానికి అవసరమైన నిధులను తానే సమకూర్చుకోగల శక్తి రాజధాని అమరావతికి ఉంది. ఈ మోడల్‌ను రూపొందించిన చంద్రబాబును అభినందించాల్సిందే. గతంలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను అంతర్జాతీయ కంపెనీలకు కేటాయించడం ద్వారా సైబరాబాద్ నగరానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. తదుపరి ముఖ్యమంత్రులు కూడా అదే పని చేశారు. ఫలితంగా ఇప్పుడు హైదరాబాద్ దేశంలోనే అతి పెద్ద నగరాలలో ఒకటిగా నిలబడింది. ఈ నగరం వల్ల వస్తున్న ఆదాయంతోనే తెలంగాణలోని ఇతర జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయగలుగుతోంది. భవిష్యత్తులో అమరావతి కూడా హైదరాబాద్ స్థాయిలో కాకపోయినా గ్రీన్ సిటీగా అభివృద్ధి చెందితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. అప్పుడు ఆ ఫలాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలూ అనుభవిస్తారు. మూడు రాజధానులు అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన నష్టం ఎంతో అందరికీ తెలిసిందే. కార్యనిర్వాహక రాజధానిగా అభివృద్ధి చేస్తానని ప్రకటించి విశాఖపట్టణాన్ని చెరబట్టారు. ప్రైవేట్ కంపెనీలు, సంస్థలను హస్తగతం చేసుకున్నారు. భూములు కొల్లగొట్టారు. ఇప్పుడు రాజధాని అమరావతిలో కబ్జాలకు తావుండదు. ప్రతి సెంటు భూమికీ పక్కాగా లెక్క ఉంటుంది. భూములు ఇచ్చిన రైతులకు పద్ధతి ప్రకారం ప్లాట్లు కేటాయిస్తున్నారు. మిగిలిన భూమిని గ్యారంటీగా చూపించి నిధులు సమకూర్చుకొని నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నారు. రాజధానిపై విషం చిమ్ముతున్న వారికి ఈ విషయం తెలియదా? తెలిసి కూడా విష ప్రచారం చేస్తున్నారంటే రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారనే భావించాలి. ఆర్థిక భారం లేనప్పుడు రాజధాని ఎలా ఉండాలో చెప్పే అధికారం వారికి ఏముంటుంది? పెద్ద నగరాన్ని నిర్మించడం వల్ల రాష్ట్ర ప్రజలపై భారం పడనప్పుడు ఈ మారీచులకు కడుపుమంట ఎందుకు? రాష్ట్రం విడిపోయి పదేళ్లు దాటింది. ఇప్పటికీ రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోవాల్సి రావడాన్ని మించిన విషాదం ఏమిటి? అమరావతి నిర్మాణానికి అడ్డుపుల్లలు వేస్తున్నవారి అంతరంగాన్ని రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా గుర్తించాలి. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా, పేదలకు సంక్షేమం అందాలన్నా మహా నగరాల నుంచి లభించే ఆదాయమే ప్రధానం. అమరావతి నిర్మాణం కోసం ఖర్చు చేసే ప్రతి పైసా నుంచి ప్రభుత్వానికి 20 శాతం వరకు పన్నుల రూపంలో వెనక్కు వస్తోంది. రాష్ట్ర బడ్జెట్‌తో సంబంధం లేకుండా నిర్మితమవుతున్న నగరాన్ని అడ్డుకునేవారు ఎవరైనా ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలి. ఈ కుటిల యత్నాలను తిప్పికొట్టని పక్షంలో కేంద్ర సహకారం ఉన్నా రాష్ట్రం బలపడలేదు. ఇదివరకు ఒకసారి మాయలో పడి నష్టపోయారు. మళ్లీ అదే పొరపాటు చేయవద్దు.

# ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర: భట్టి విక్రమార్క..



ఖమ్మం: తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.."తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అనుమానాలు పెట్టుకోకండి. గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. అలాగే చెరువులు, అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం. టూరిజం అభివృద్ధితో ఎర్రుపాలెం మండల ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీధ్రంపేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్‌లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. బనిగండ్లపాడులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకువస్తాం. బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కాలేజీ తీసుకువచ్చి మాజీ మంత్రివర్యులు శీలం సిద్ధారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. కట్టలేరుపై బ్రిడ్జి నిర్మిస్తాం. మధిర లింకు రోడ్డు ఎర్రుపాలెం నుంచి బనిగండ్లపాడుకు రోడ్డు విస్తరించి బనిగండ్లపాడును సెంటర్ పాయింట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బనిగండ్లపాడులో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎర్రుపాలెం 50 పడకల ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని" చెప్పారు.

# హై అలర్ట్‌గా తెలంగాణ ఛత్తీస్‌గడ్ సరిహద్దు..




భద్రాద్రి కొత్తగూడెం: ఛత్తీస్ గడ్ బీజాపూర్ జిల్లా లో జరిగిన ఎన్ కౌంటర్ తో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు తెలంగాణ.. ఛత్తీస్‌గడ్ సరిహద్దు వద్ద హై అలర్ట్ చేశారు. తెలంగాణ సరిహద్దు మారేడు బాక అడవుల్లో మావోయిస్టులకు.. భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. దీంతో మావోయిస్టులు ప్రతీకార దాడులకు పాల్పడే అవకాశం ఉందని నిఘా వర్గాల సమాచారం మేరకు తెలంగాణ ఛత్తీస్ గడ్ సరిహద్దు నివురు గప్పిన నిప్పులా మారింది. భారీగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. కాగా ఛత్తీస్‌గడ్, బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. తెలంగాణ సరిహద్దు మారేడు బాక, పూజారి కాంకేర్ అడవుల్లో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హత మయ్యారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. బీజాపూర్... సుకుమా దంతెవాడ జిల్లాల డీఆర్‌జి , కోబ్రా సీఆర్‌పీఎఫ్ బలగాల సంయుక్త ఆపరేషన్ నిర్వహించాయి. అభూజ్ మడ్ టార్గెట్‌గా ఆపరేషన్ కగార్ జరిగింది. ఎన్ కౌంటర్ ఘటనా స్థలం చుట్టు పక్కల సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

## వెంటాడి.. వేటాడి...


తెలంగాణ సరిహద్దులకు 15 కిలోమీటర్ల దూరంలో.. ఛత్తీసగఢ్‌లోని మారేడుబాక అడవుల్లో తుపాకులు గర్జించాయి. డీఆర్‌జీ, కోబ్రా బలగాలకు చెందిన వెయ్యి మంది నిర్వహించిన ఆపరేషన్‌లో.. తమకు తారసపడ్డ మావోయిస్టులను రెండు కిలోమీటర్ల దూరం వరకు వెంటాడి.. వేటాడి కాల్చిచంపారు. పోలీసుల కథనం ప్రకారం.. బీజాపూర్ జిల్లా పూజారికాంకేర్ సమీపంలోని మారేడుబాక అడవుల్లో మావోయిస్టులు సమావేశమైనట్లు బలగాలకు ఉప్పందింది. దీంతో.. గురువారం ఉదయం సుమారు వెయ్యి మంది డీఆర్జీ, కోబ్రా బలగాలు కూంబింగ్‌కు ఉపక్రమించాయి. ఉదయం 9 గంటల సమయంలో బలగాలకు మావోయిస్టులు తారసపడడంతో.. ఇరువైపులా కాల్పులు మొదలయ్యాయి. మధ్యాహ్నం మూడు గంటల వరకు కాల్పులు కొనసాగాయి. ఓ దశలో తమవైపు నష్టం జరుగుతున్నట్లు గుర్తించిన మావోయిస్టులు అడవుల్లోకి వెళ్లగా.. బలగాలు వారిని రెండు కిలోమీటర్ల దూరం వరకు వెంటాడాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 12 మంది మావోయిస్టుల మృతదేహాలను, భారీగా ఆయుధాలు, మందుపాతరలను స్వాధీ నం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులను గుర్తించాల్సి ఉందన్నారు. మృతుల్లో తెలుగువారు ఉండిఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. శుక్రవారానికి వివరాలు తెలుస్తాయని చెప్పారు. కాగా.. ఈ ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 20 మంది నక్సల్స్ మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ ఐజీ కార్యాలయం తెలిపింది.

## కమల్‌దాస్ ఉసెండీ లొంగుబాటు

మావోయిస్టు పార్టీలో టెక్నికల్ టీమ్ కమాండర్‌గా పనిచేస్తున్న గింజురాం అలియాస్ కమల్‌దాస్ ఉసెండీ గురువారం ఛత్తీస్‌గడ్‌లోని కొండగావ్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 27 ఏళ్లుగా ఇతను నక్సల్‌బరి ఉద్యమం, మావోయిస్టు పార్టీలో పనిచేశాడు. మిలీషియా సభ్యుడుగా కూడా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం టెక్నికల్ టీమ్ కమాండర్‌గా పనిచేస్తున్నాడు. కమల్‌దాస్‌పై రూ.25 లక్షల రివార్డు ఉందని, ప్రభుత్వం తరపున ఇతనికి ప్యాకేజీని అందజేస్తామని పోలీసులు వెల్లడించారు.

# రేవంత్ 'ఫార్ములా' ఏమిటో..!?









ఫార్ములాఈ రేసు కంపెనీ కేసులో ఏమి జరగబోతోంది? మాజీ మంత్రి కేటీఆర్ ఈ కేసులో ఇరుక్కున్నారా? ఆయనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అరెస్టు చేస్తుందా? చేస్తే ఎప్పుడు? ఇదే కేసులో మరో నిందితుడిగా ఉన్న హెచ్ఎండీఏ మాజీ కమిషనర్ అర్వింద్ కుమార్ అప్రూవర్‌గా మారబోతున్నారా? తెలంగాణలో గత కొన్ని వారాలుగా ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి. కేటీఆర్‌ను ఇప్పుడు అరెస్టు చేస్తారు.. అప్పుడు అరెస్టు చేస్తారు అని మీడియాలో ఊహాగానాలు చేస్తున్నారు. అయితే కేసు మాత్రం జీడి పాకంలా సాగుతోంది. ఫార్ములా%-%ఈ వ్యవహారంలో కేటీఆర్ అడ్డంగా బుక్కయ్యారని ప్రభుత్వ వర్గాలు చెబుతుండగా, అసలు అవినీతే జరగనప్పుడు కేసు ఎక్కడ ఉంది? అని కేటీఆర్ ఎదురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఎంత బలంగా తన వాదన వినిపిస్తున్నదో.. కేటీఆర్ కూడా అంతే బలంగా తన వాదన వినిపిస్తున్నారు. దీంతో అసలు ఇందులో కేసు ఉందా? ఉంటే కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదు? అన్న అనుమానాలు ఏర్పడుతున్నాయి. ఫార్ములా%-%ఈ వ్యవహారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నారు. ఈ వ్యవహారంలో కేటీఆర్‌పై కేసు కట్టి విచారణ చేయడానికి అనుమతి ఇవ్వవలసిందిగా గవర్నర్ జిష్ణుదేవ్‌కు ప్రభుత్వం ఫైల్ పంపింది. ప్రభుత్వం అడిగింది కదా అని గవర్నర్ వెంటనే అనుమతి ఇవ్వలేదు. మొత్తం ఫైల్‌ను కేంద్ర ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు పంపి అభిప్రాయం చెప్పవలసిందిగా గవర్నర్ కోరారు. తుషార్ మెహతా సూచన మేరకు కేటీఆర్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చారు. ఆ తర్వాత అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేసి అప్పటి అధికారులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డితో పాటు కేటీఆర్‌ను కూడా విడివిడిగా విచారించారు. ఏసీబీ కేసు ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా కేసు నమోదు చేసుకొని ఈ ముగ్గురినీ విచారించారు. ఈ విచారణలో ఏం తేలింది? కేటీఆర్‌ను కేసులో ఇరికించే ఆధారాలు లభించాయా? లేదా? అన్నది సస్పెన్స్‌గానే ఉంది. ప్రభుత్వం చెల్లించిన 55 కోట్లు తమకు అందాయని ఫార్ములా%-%ఈ కంపెనీ అంగీకరిస్తున్నందున ఇందులో అవినీతి జరిగిందని ఎలా చెబుతారు? అని తాను విచారణ అధికారులను ఎదురు ప్రశ్నించినట్టు కేటీఆర్ చెబుతున్నారు. గతంలో ఓటుకు నోటు కేసులో కేసీఆర్ సర్కార్ రేవంత్‌రెడ్డిని అరెస్టు చేయించి ఇబ్బందుల పాల్జేసింది. నాడు తనను వేధించినందుకు ప్రతీకారం తీర్చుకునే అవకాశం వచ్చినందున ఫార్ములా%-%ఈ రేసు కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేస్తారన్న అభిప్రాయం బలంగా వ్యాపించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ పెట్టుకున్న పిటిషన్‌ను హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టు కూడా కొట్టివేశాయి. ఈ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని హైకోర్టు కొంత కాలంపాటు ఆయనకు రక్షణ కల్పించింది. దీంతో పిటిషన్లు డిస్మిస్ అయిన తర్వాత ఆయనను అరెస్టు చేస్తారని అందరూ భావించారు. ఇలాంటి కేసులలో నిందితులు వెంటనే హైకోర్టుకు వెళ్లి బెయిలు కోరే అవకాశం లేకుండా శుక్రవారంనాడు అరెస్టు చేయడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. ఈ నేపథ్యంలో హైకోర్టుకు సంక్రాంతి సెలవులు ప్రారంభమైనప్పుడు కేటీఆర్‌ను అరెస్టు చేస్తారని భావించారు. సెలవులు ముగిశాయి. కేటీఆర్ ఈడీ విచారణకు కూడా వెళ్లి వచ్చారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఎప్పుడైనా కేటీఆర్‌ను అరెస్టు చేయవచ్చునని ప్రచారం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఆయన లండన్ పర్యటనకు వెళ్లిన తర్వాత చంద్రబాబును అరెస్టు చేశారు. దీంతో సదరు అరెస్టుతో తనకు సంబంధం లేదని, చట్టం తన పని తాను చేసిందని, పోలీసులు చట్ట ప్రకారం చంద్రబాబును ఎత్తారని జగన్‌రెడ్డి అప్పుడు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. దీంతో తెలంగాణలో ఈ సంఘటనను గుర్తుచేసుకొని ప్రస్తుతం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్నందున కేటీఆర్‌ను కూడా రేపో మాపో అరెస్టు చేస్తారని ప్రచారం మొదలైంది. రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లి రెండు రోజులు దాటింది. దీంతో అసలు కేటీఆర్ అరెస్టు ఉంటుందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ప్రభుత్వం కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తే రాజకీయంగా తమకు లాభిస్తుందని భారత రాష్ట్ర సమితి నాయకులు మరోవైపు లెక్కలు వేసుకుంటున్నారు. కేటీఆర్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మనసులో ఏముందో తెలియడం లేదు. ఆయన గుంభనంగా ఉంటున్నారు. మంత్రులు మాత్రం జైలుకు వెళ్లడానికి కేటీఆర్ సిద్ధంగా ఉండాలని అడపాదడపా ప్రకటనలు చేస్తున్నారు. దీంతో మొత్తం వ్యవహారం ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టుగా తయారవుతోంది.

## 'క్విడ్ ప్రో కో'లో బలమెంత?

కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు కేసులు కట్టి నెల రోజులు అయిపోయినా తదుపరి చర్యలు లేకపోవడంతో అసలు కేసులో బలం ఉందా? అన్న అనుమానాలు సహజంగానే తలెత్తుతాయి. సంబంధిత ఫైలును సొలిసిటర్ జనరల్ క్షుణ్ణంగా పరిశీలించి ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వవచ్చునని గవర్నర్‌కు సూచించినందున కేసులో బలం లేకుండా ఉంటుందా? అనే అనుమానం కూడా అదే సమయంలో ఉత్పన్నమవుతోంది. అవినీతి జరిగింది అనడానికి తగిన ఆధారాలు లేకపోతే ప్రభుత్వం ఇంత హడావిడి ఎందుకు చేస్తుంది? కేటీఆర్‌ను అరెస్టు చేయలేని పరిస్థితి ఉంటే ప్రభుత్వం అభాసుపాలవుతుంది కదా! ఈ నేపథ్యంలో కేసు పూర్వాపరాల్లోకి వెళదాం. ఫార్ములా%-%ఈ రేసు నిర్వహణకు తొలుత త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఫార్ములా%-%ఈ కంపెనీతో పాటు గ్రీన్‌కో కంపెనీలో డైరెక్టర్లుగా ఉన్నవారు ఏర్పాటు చేసిన ఏస్ నెక్స్ట్‌జెన్ కంపెనీ, ప్రభుత్వం ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. కారు రేసు నిర్వహణ కోసం తగిన రోడ్లను అభివృద్ధి చేయడం, ఇతర ఏర్పాట్లను చేయడం మాత్రమే ప్రభుత్వం బాధ్యత. రేసు నిర్వహణకు అయ్యే ఖర్చును ఏస్ నెక్స్ట్‌జెన్ కంపెనీ భరించాలి. ఈ ఖర్చును రాబట్టుకోవడం కోసం స్పాన్సర్స్‌ను వెదుక్కోవడం కూడా ఏస్ నెక్స్ట్‌జెన్ బాధ్యత. అయితే స్పాన్సర్లు లభించకపోవడంతో ఏస్ నెక్స్ట్‌జెన్ నష్టపోయింది. దీంతో ఫార్ములా%-%ఈ కంపెనీకి ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన సొమ్మును ఈ కంపెనీ చెల్లించలేదు. ఈ క్రమంలో త్రైపాక్షిక ఒప్పందం అమలులో ఉండగానే ఫార్ములా %-%ఈ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యవహారంలో ఇది మొదటి తప్పు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్న ప్రభుత్వం హెచ్ఎండీఏ ద్వారా 55 కోట్లు ఫార్ములా%-%ఈ కంపెనీకి చెల్లించింది. ఈ చెల్లింపుల విషయంలో హెచ్ఎండీఏ పాలక మండలి ఆమోదం పొందలేదు. పాలక మండలి చైర్మన్‌గా ముఖ్యమంత్రి ఉంటారు. అదే సమయంలో ఆర్థిక శాఖ అనుమతి కూడా పొందలేదు. మున్సిపల్ శాఖ ఒప్పందం కుదుర్చుకుంటే హెచ్ఎండీఏ ఎందుకు డబ్బులు చెల్లించాల్సి వచ్చిందనేది మరో ప్రశ్న. ఇవన్నీ పాలనాపరమైన లోపాలు. నిబంధనలు, బిజినెస్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఇదంతా జరిగింది. నాటి మంత్రి కేటీఆర్ మౌఖికంగా ఆదేశించడంతో తాము చెల్లింపులు చేశామని నిందితులైన అధికారులు విచారణ అధికారుల వద్ద చెప్పారు. ఇదే నిజమైతే మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌ను ఈ కేసులో ఇరికించడం కష్టం. మంత్రులు, ఆ మాటకొస్తే ముఖ్యమంత్రి.. నోటి మాటగా ఎన్ని చెప్పినా నిబంధనల ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత అధికారులదే. ముఖ్యమంత్రి లేదా మంత్రులను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తే అందుకు బాధ్యులైన అధికారులే మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఫార్ములా%-%ఈ కంపెనీకి డాలర్ల రూపంలో చెల్లించినందున ఫెమా చట్టం వర్తిస్తుంది. డాలర్ల చెల్లింపులో నిబంధనలు పాటించలేదన్నది మరో ఆరోపణ. ఈ కారణంగానే ఈడీ రంగంలోకి దిగింది. సవరించిన చట్టాల ప్రకారం విదేశాలలో చెల్లింపులు చేయాలంటే అందుకు సంబంధించిన పత్రాలు సవ్యంగా ఉన్నాయా? లేవా? అని బ్యాంకులు నిర్ధారించుకోవాలి. ప్రైవేటు కంపెనీలు విదేశీ మారకద్రవ్య రూపంలో చెల్లింపులు చేయాలన్నా కూడా బ్యాంకులు అన్ని పత్రాలనూ పరిశీలించిన మీదటే సొమ్ము బదలాయిస్తాయి. ఈ లెక్కన చూసుకుంటే విదేశీ మారకద్రవ్యం చెల్లింపుల్లో అవకతవకలు జరిగి ఉంటే అందుకు సంబంధిత బ్యాంకులు లేదా ఆథరైజ్డ్ బ్యాంక్ బ్రాంచీలు బాధ్యత తీసుకోవాలి. ఈ కారణంగానే హైదరాబాద్ ఇమేజ్‌ను కాపాడటం కోసం తాను చెల్లింపులు చేయాల్సిందిగా ఆదేశించానని, అయితే నిబంధనల ప్రకారం చేయడం అధికారుల బాధ్యత అని కేటీఆర్ సమర్థించుకుంటున్నారు. ఫార్ములా%-%ఈ కంపెనీకి లభించిన సొమ్ము తిరిగి తనకు వేరే రూపంలో అందినట్టు ఆధారాలు లేనప్పుడు అవినీతి కేసు ఎక్కడిదని కేటీఆర్ దబాయిస్తున్నారు. అయితే ప్రభుత్వం వాదన మరో విధంగా ఉంది. త్రైపాక్షిక ఒప్పందంలో భాగస్వామిగా ఏస్ నెక్స్ట్‌జెన్ కంపెనీని ఎంపిక చేయడంలో కూడా అవకతవకలు జరిగాయని, కేవలం రెండు లక్షల ఈక్విటీతో ప్రారంభించిన కంపెనీ ఒక్క సీజన్‌కు 200 కోట్లు చెల్లించగలదని ఎలా నిర్ణయించారు? ఈ విషయంలో అప్పటి మంత్రి కేటీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెబుతోంది. ఏస్ నెక్స్ట్‌జెన్ కంపెనీ భాగస్వాములు అందరూ కేటీఆర్‌కు వ్యక్తిగతంగా సన్నిహితులు అని, వారిని కాపాడడానికే త్రైపాక్షిక ఒప్పందం అమలులో ఉండగానే ద్వైపాక్షిక ఒప్పందాన్ని తెర మీదకు తెచ్చారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రేసు విషయంలో ఏస్ నెక్స్ట్‌జెన్‌ను భాగస్వామిని చేయడానికి అంగీకరించినందునే గ్రీన్‌కో కంపెనీ నుంచి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు అందాయని ప్రభుత్వం చెబుతోంది. మొత్తం 41 కోట్ల రూపాయలను బాండ్ల రూపంలో గ్రీన్ కో కంపెనీ భారత రాష్ట్ర సమితి ఖాతాలో జమ చేసింది. ఇది క్విడ్ ప్రో కో కిందకే వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. ఫార్ములా%-%ఈ కంపెనీ నుంచి కేటీఆర్‌కు నేరుగా ముడుపులు ముట్టకపోయినా క్విడ్ ప్రో కో రూపంలో గ్రీన్‌కో కంపెనీ నుంచి బీఆర్ఎస్ పార్టీకి నిధులు అందినందున కేటీఆర్ అవినీతికి, అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టేనని ప్రభుత్వ వర్గాల అభిప్రాయంగా ఉంది. ఈ వాదనలో హేతుబద్ధత ఉన్నప్పటికీ న్యాయ సమీక్షలో నిలబడుతుందా? లేదా? అన్నది తేలాల్సి ఉంది. కేసులో మొదటి భాగమైన చెల్లింపులు, నిబంధనల ఉల్లంఘనలో కేటీఆర్‌ను నేరుగా ఇరికించడం సాధ్యమా? అన్న సందేహం కలుగుతోంది.

# వావ్.. ఆమె ఫుల్ ఖుషీ





కాలం ఎంత మారినా.. నేటికీ అతివ గడప దాటాలంటే తల్లిదండ్రుల అనుమతి కావాలి. భర్త తోడుగా ఉంటేనే విహారయాత్ర! కుటుంబం వెంట ఉంటే తీర్థయాత్ర! అంతేకానీ, ఆమె తన స్నేహితులతో ఊరు దాటడమూ గగనమే! ఇలాంటి ఒంటరిగా విహారయాత్రలకు వెళ్లే ఆడవాళ్లు సాహస వనితల్లాగానే కనిపిస్తారు. కుటుంబ సమేతంగా పర్యాటక ప్రాంతాలు చుట్టిరావడం తప్ప.. ఫ్యామిలీ లేకుండా విహరించాలనే ఆలోచన కూడా చాలామంది మహిళలకు రాదు! కానీ, సుమిత్ర సేనాపతి రంగప్రవేశం తర్వాత సీన్ మారింది. మగువలంతా మనసైన పర్యటనలకు సై అంటున్నారు. ఆమె ప్రారంభించిన 'వావ్ క్లబ్'తో గుంపులు గుంపులుగా అతివలంతా విహార యాత్రలకు వెళ్లొస్తున్నారు. సోలో పర్యటనలూ చేస్తూ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ప్రపంచాన్ని చూసి రావాలనే కోరికతో ఉన్న మహిళల కోరిక నెరవేరాలంటే చాలా ఆటంకాలు దాటాలి. ప్రయాణ మార్గంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఉంటాయి. చదును చేసి రహదారి వేస్తే జర్నీ సాఫీగా సాగిపోతుంది. లోతైన నదులను వారధులు దాటిస్తాయి. అలాగే ట్రావెల్ చేయాలనుకునే మహిళలకూ ఎదురయ్యే అవరోధాలను వావ్ క్లబ్ దాటిస్తుంది. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేయలేని పరిస్థితులు. భద్రతకు భరోసా లేకపోవడం, మగతోడు ఉంటేనే ట్రావెల్ అనే పాత మాటలు కట్టిపెట్టి, చేయిచేయి కలిపి సాహస యాత్రలు చేసొద్దామని వావ్ క్లబ్ కొత్త హామీ ఇస్తున్నది. 2005లో సుమిత్ర సేనాపతి ఈ క్లబ్‌ను ప్రారంభించారు. ఇరవై ఏళ్లుగా వేల సంఖ్యలో మహిళా బృందాలకు కొత్త ప్రపంచాన్ని చూపిస్తున్నారు. సాధారణ ట్రావెల్ ఏజెన్సీ ద్వారా కూడా మహిళలు పర్యటనకు సిద్ధం కావొచ్చు. కానీ, ఆ బృందంలో ఉండే మగవాళ్లతో సమస్యలు రావొచ్చనే భయం. పదిమంది పురుషుల మధ్య నలుగురు మహిళలు ప్రయాణం అంటే ఆలోచించాల్సిందే! ఇక కుటుంబ సభ్యులు లేకుండా ప్రయాణం అంటే ఆగిపోవాల్సిందే! ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న మహిళలు వావ్ క్లబ్‌ని ఎంచుకుంటే ప్రపంచంలోని 52 అద్భుతమైన పర్యాటక ప్రదేశాలకు తేలిగ్గా వెళ్లి, సంతోషంగా చూసి రావొచ్చు.

### లీడ్ టు వండర్ వరల్డ్

ట్రావెలర్‌గా ఎన్నో దేశాలు చూసొచ్చిన సుమిత్ర సేనాపతికి ప్రపంచ పర్యాటకం కొట్టిన పిండి. ప్రపంచాన్ని చుట్టి రావడం కోసం 50 పర్యాటక ప్రదేశాలతో నెట్‌వర్క్‌ని ఏర్పాటు చేసుకుని ఆమె వావ్ క్లబ్‌ని నిర్వహిస్తున్నారు. లడఖ్ ప్రాంతంలో ఎత్తయిన పర్వతాల మధ్య ఉన్న లేహ్‌లో విమానం దిగి 'ఆడవాళ్లం ఎక్కడికైనా వెళ్లొస్తాం. ఏదైనా చూసొస్తాం' అని చాటే ప్రయాణం 2005లో మొదలైంది. ఇక అప్పటినుంచి ఆమె ఆగింది లేదు. ఏడాది తర్వాత విదేశీ విహారాలు మొదలుపెట్టారు. ఈజిప్ట్‌లో దిగి నైలు నది నాగరికత వెంట నడిచివచ్చారు. మూడో ఏడాదిలో ఆనందాల రాజ్యం భూటాన్‌కు బయలుదేరారు. పులుల అభయారణ్యంలో విహరించారు. సుమిత్ర నాయకత్వంలో ఆసియా, ఆఫ్రికా, ఐరోపాతోపాటు మంచు ఖండం అంటార్కిటికానూ మహిళలు చుట్టొచ్చారు. మగవాళ్ల తోడు, సహకారం లేకుండా మహిళల నిర్వహణ, మహిళల మార్గదర్శనంలో సంతోషంగా విహరించడం విదేశీ పర్యాటకులకూ ఆశ్చర్యం కలిగిస్తున్నది.

### ట్రావెల్ ఫ్రెండ్‌షిప్

సుమిత్రకు పర్యాటక ప్రాంతాల ఆనుపానులే కాదు చారిత్రక విశేషాలు, సాంస్కృతిక ప్రత్యేకతలన్నీ తెలుసు. ఆ విశేషాలను చెబుతూ ఆమె తనతో వచ్చిన మహిళలనూ నడిపిస్తున్నారు. ఇలా వావ్ క్లబ్ ద్వారా ట్రావెల్ చేసే మహిళలు జోధ్‌పూర్ సూఫీ ఫెస్టివల్‌ని ఎంజాయ్ చేసి, వియత్నాంలో విందారగించి, బోర్డెక్స్ (ఫ్రాన్స్)లో వైన్ సేవించి, అర్జెంటీనాలో టాంగో డ్యాన్స్ ఆడి.. భారత్‌కు వస్తారు. సీజన్ సీజన్‌కు పర్యాటక ప్రాంతాలు మారతాయి. సీజన్‌కి తగ్గ ఫెస్టివల్స్, ఆహారం, మరెన్నో విశేషాలు తెలుసుకుని వాటిని చేరుకునే తారీఖుల్లో ప్రయాణాలు చేస్తుంటారు. విహార పర్వంలో సాంస్కృతిక పర్యాటకం ఎక్కువమందిని ఆకట్టుకుంటుంది. ఈ మహిళల బృందం ఆయా దేశాల్లో మహిళల అలంకరణ, కట్టుబొట్టుని చూసిరాదు. వాళ్ల ఆహార్యాన్ని ధరించి వస్తుంది. పర్యటనకు వచ్చిన మహిళలు కుటుంబాలకు దూరంగా ఉన్నామనే భావన రాకుండా యాత్రికులంతా ఒక కుటుబంలా కలిసిపోయేలా ఎన్నో ప్రత్యేకమైన కార్యక్రమాలను వావ్ క్లబ్ నిర్వహిస్తుంది. మహిళలకు ఉండే అభిరుచులను బట్టి మహిళలే ఇవి నిర్వహించడం వల్ల వాళ్ల మధ్య స్నేహభావమూ పెరుగుతుంది. వావ్ క్లబ్‌లో చేరడం వల్ల పర్యాటకం పట్ల ఆసక్తి ఉన్న మహిళలతో కలిసి ప్రపంచాన్ని చుట్టి రావడమే కాకుండా తోటి ట్రావెలర్స్‌తో స్నేహం ఏర్పడుతుంది. ఆ స్నేహంతో భవిష్యత్‌లోనూ మళ్లీ మళ్లీ వావ్ క్లబ్ ద్వారా కలుసుకుని మరికొన్ని రోజులు మరో ప్రాంతానికి వెళ్తుంటారు. తమ పర్యటన ఇంట్లో వాళ్లకు భారం కాకుండా మళ్లీ ట్రావెల్ చేయదలుచుకున్న మహిళలు ఈ వావ్ క్లబ్‌తో కొనసాగుతున్నారు. పర్యాటక బృందాలనే కాదు సోలో ట్రావెల్‌ని కూడా వావ్ క్లబ్ నిర్వహిస్తున్నది. ఒంటరిగా ప్రకృతి అందాలను చూసిరావాలనుకునే మహిళల భద్రతకు కావాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలన్నీ సంస్థే చూసుకుంటుంది. టూర్ డిజైన్, ట్రావెల్, హాస్పిటాలిటీ అంతా వాళ్ల బాధ్యతే! మొత్తంగా మహిళల్లో నిద్రాణమై ఉన్న విహార వాంఛను తట్టి లేపడమే కాదు, మది కోరిన మధుసీమలను చుట్టివచ్చేలా వావ్ క్లబ్ చేస్తున్నది కదూ!

# షాపింగ్ జనరేషన్



ఒకప్పుడు షాపింగ్ సందడి అంటే.. పండుగలకో, శుభకార్యాలకో మాత్రమే కనిపించేది. కానీ, జెన్-జెడ్ మాత్రం.. నిత్య షాపింగ్ మంత్రం పఠిస్తున్నది. అయితే, అన్నిటికీ ఆన్‌లైన్ మీదే ఆధారపడే ఈ తరం.. విచిత్రంగా షాపింగ్ కోసం ఆఫ్‌లైన్ స్టోర్లకు క్యూ కడుతున్నది. పేమెంట్ టెక్నాలజీ కంపెనీ.. 'అడియన్' నిర్వహించిన ఓ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 18 నుంచి 27 ఏండ్ల వయసుగల వారిలో దాదాపు మూడు వంతుల మంది (73 శాతం).. కనీసం వారానికి ఒకసారైనా ఆఫ్‌లైన్ స్టోర్లను సందర్శిస్తారట. ఈ విషయంలో బేబీ బూమర్లు (1946-1964 మధ్యలో పుట్టినవారు) 65 శాతం మాత్రమే ఉన్నారట. ఈ సర్వేలో పాల్గొన్న జెన్-జెడ్ షాపర్లలో దాదాపు సగం మంది (49 శాతం) ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తూ.. ఆయా సంస్థలకు చెందిన స్టోర్ల నుంచి డెలివరీ పొందుతున్నారట. అదే.. బేబీ బూమర్ల విషయానికి వస్తే.. 28 శాతం మంది మాత్రమే ఇలా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి, స్టోర్ల నుంచి డెలివరీ తీసుకుంటున్నారట. ఇలా.. ఆఫ్‌లైన్ స్టోర్లను సందర్శించి, నచ్చిన వస్తువును కొనుగోలు చేయడం మంచి అనుభవమని 57 శాతం మంది చెబుతున్నారు. అదే సమయంలో.. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేయడం కూడా తమకు సౌకర్యంగా ఉంటుందని జెన్-జెడ్ అంటున్నది. ముఖ్యంగా, ఖరీదైన వస్తువులను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తామని 38 శాతం మంది చెప్పగా.. ఇందుకు భిన్నంగా ఆఫ్‌లైన్ స్టోర్లను ఆశ్రయిస్తామని 37 శాతం మంది చెప్పారు. 'డిజిటల్ ప్రపంచంలోనే బతుకుతారు' అనే పేరు తెచ్చుకున్న జెన్-జెడ్.. షాపింగ్ విషయానికి వచ్చేసరికి ఆ హద్దులను చెరిపేస్తున్నారని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు. ఎందుకంటే.. వారు చాలా వేగవంతమైన, ఒత్తిడి లేని షాపింగ్ అనుభవాన్ని కోరుకుంటున్నారట. మరో విషయం ఏమిటంటే, స్టోర్లలో షాపింగ్ చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ.. జెన్-జెడ్ తరం కొన్ని నిబంధనలను పాటిస్తున్నది. బిల్లింగ్ దగ్గర ఆలస్యమైనా.. చెక్ అవుట్ లైన్లు పొడవుగా ఉన్నా.. షాపింగ్‌ను వదిలేస్తున్నారట. అంటే.. అప్పటిదాకా సెలెక్ట్ చేసుకున్న దుస్తులు, వస్తువులను అక్కడే వదిలేసి వెళ్తున్నారట. అలా.. క్యూ లైన్లలో వేచి ఉండటం ఇష్టంలేక షాపింగ్‌ను వదిలేస్తున్నట్లు 60 శాతం మంది చెప్పారు. తమకు ఇష్టమైన చెల్లింపు పద్ధతులు (క్రెడిట్ కార్డ్, యూపీఐ) లాంటివి అందుబాటులో లేకున్నా.. వీరు షాపింగ్ వదిలేస్తారట.

# పనిగంటలు దేశగతిని మారుస్తాయా?



ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యన్ చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు. 48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటున్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు. 'జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, చైనాలు మితిమీరిన శ్రమతో అభివృద్ధి సాధించాయి. ఇవి తమ ప్రజలను శిక్షించే స్థాయిలో పనిభారం మోపాయి. ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో రెక్కలుముక్కలు చేసుకుని జనం పనిచేసిన కారణంగా ఈ దేశాల్లో జనాభా బాగా తగ్గిపోతున్నది. ఫలితంగా అక్కడి ప్రభుత్వాలే ప్రజలను ఇంకా ఎక్కువ పిల్లలను కనండి అని వేడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని విరుచుకుపడ్డారు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేస్తూ అభివృద్ధి సాధించిన దేశాల్లోని ప్రజలు వృద్ధాప్యంలో ఒంటరిగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. కంపెనీల రథసారథులు కొద్దిమంది ఎక్కువ గంటలు పనిచేస్తే చాలని, ఉద్యోగులంతా ఒళ్లు హూనం చేసుకుని శ్రమిస్తే వ్యతిరేక ఫలితాలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రగతిలో ఇండియాకు చైనా ఎన్నటికీ ఆదర్శం కాకూడదని వెంబూ చేసిన హెచ్చరిక హేతుబద్ధంగా కనిపిస్తున్నది. మూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పినట్టు రోజుకు అందరూ సగటున పది గంటలు పనిచేస్తే ఆయుష్షు కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. అధిక పనిగంటల వల్ల మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు సామాజిక జీవితం అంటూ ఏమీ మిగలదన్నది అత్యధికుల మాట. భారత శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఈ ఇద్దరు దక్షిణాది కార్పొరేట్ దిగ్గజాలు ఒకే తీరున సూచించిన పరిష్కార మార్గాలను పరిశీలిస్తే ఇండియాలో 1970, 80లలో ప్రచారంలో ఉన్న ఒక వింత పుక్కిటి పురాణం పాత తరం వారికి గుర్తుకొస్తున్నది. అప్పట్లో జపాన్ అనేక రంగాల్లో అమెరికా, ఐరోపా దేశాలను తలదన్నే రీతిలో ఆర్థికాభివృద్ధి సాధించడం మొదలైంది. దానికి కారణం జపాన్‌లో కార్మికులకు కంపెనీల యాజమాన్యాలపై అసంతృప్తి, ఆగ్రహం వస్తే పని బంద్ చేసి సమ్మెలకు దిగకుండా ఫ్యాక్టరీల్లో ఎక్కువ గంటలు పని చేసేవారనే ప్రచారం దేశవ్యాప్తంగా నడిచింది.

# ఇప్పటికీ మీరే మా నమ్మకం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అన్న విషయం చాలామందికి తెలియదని ఇటీవలి ఉదంతాలు చెప్తున్నాయి. స్వతహాగానే ఇది రేవంత్‌రెడ్డికి కోపం తెప్పించింది. అదే సమయంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి ఏడాది దాటినా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రతిక్షణం కేసీఆర్, కేటీఆర్‌ను గుర్తుచేస్తున్నాయి. కేరళలో గత నవంబర్‌లో జరిగిన 'టీఐఈ కేరళ 2024'కు హాజరైన కేటీఆర్‌ను మంత్రిగా పేర్కొంటూ వేదికపై ఆహ్వానించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తానిప్పుడు మంత్రిని కాదని కేటీఆర్ చెప్పినా.. తమకు అలాగే గుర్తున్నారని వారు చెప్పడం గమనార్హం. ఈ రెండు ఘటనలను బట్టి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాల్సింది చాలానే ఉందన్నది నిపుణుల మాట. 'స్టిల్ వియ్ బిలీవ్ ఇన్ యూ సర్'.. ఈ మాట నేను అంటున్నది కాదు. ఇటీవల కేరళ లోని కొచ్చిలో టీఐఈ (ది ఇండస్ ఆంత్రప్రెన్యూర్స్) అనే అంతర్జాతీయస్థాయి సంస్థ ఏర్పాటుచేసిన ప్రముఖుల సమావేశంలో వ్యాఖ్యాత కేటీఆర్‌ను వేదిక పైకి ఆహ్వానిస్తూ తెలంగాణ ఐటీ పరిశ్రమలశాఖ మంత్రిగా సంబోధించారు. 'ఇప్పుడు కాదు' అని కేటీఆర్ సవరించిన సందర్భంలో వ్యాఖ్యాత మరో మాట అన్నారు. 'ఇంకా మేము మిమ్మల్ని మంత్రి గానే భావిస్తున్నాం. విశ్వసిస్తున్నాం' అని ఆ మాటలకు అర్థం. పారిశ్రామిక ఐటీ రంగ నిపుణులపై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కేటీఆర్ ప్రభావం ఎంత ఉందో తెలుసుకోవడానికి ఆ వ్యాఖ్యాత మాటలే తార్కాణం. స్వరాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో ఐటీ పురపాలక పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ సాధించిన అభివృద్ధిని చూసిన వారు ఎవరైనా నిజాయతీగా ఆ మాట అని తీరాల్సిందే. కేటీఆర్ మంత్రి పదవి పోయి, కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఇంకా కేటీఆర్‌ను మంత్రిగా సంబోధించడం, ముఖ్యమంత్రి పేరును మర్చిపోవడం వంటి సంఘటనలు కాకతాళీయమే అయినప్పటికీ ప్రజలపై వారి ముద్ర ఏ స్థాయిలో ఉందన్నది మాత్రం వెల్లడవుతున్నది. హైదరాబాద్ పేరు ప్రతిష్ఠలు ప్రపంచం నలుదిశలా వ్యాపించేలా కేటీఆర్ చేపట్టిన కార్యక్రమమే 'ఫార్ములా ఈ' రేస్. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మహానగరాలు పోటీ పడినప్పటికీ ఈ రేసును హైదరాబాద్‌కు రప్పించడంలో కేటీఆర్ వ్యవహార దక్షత ప్రదర్శించి విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సైతం 'ఫార్ములా ఈ' రేస్ వల్ల హైదరాబాద్ ప్రతిష్ఠ పెరిగిందని పేర్కొనడం గమనార్హం. 'ఫార్ములా ఈ' రేస్ వివాదం ముదిరి పాకానపడటం రాష్ట్ర భవిష్యత్తుకు క్షేమకరం కాదని మాజీ ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. 'ఫార్ములా ఈ' రేస్ పరమార్థం గ్రహించి రేవంత్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తే బాగుండేది. పైగా సాధించి తెచ్చిన కేటీఆర్ మీద అభియోగాలు మోపింది. అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నది. కేసీఆర్ మీద కోపం ఉంటే ఎన్నికల్లో, రాజకీయాల్లో తేల్చుకోవాలి. కానీ,



ప్రజలకు, ప్రాంతానికి మేలు చేసే పథకాలను, కార్యక్రమాలను, ప్రాజెక్టులను ఏ ప్రభుత్వానివైనా కొనసాగించాలి తప్ప నీరు కార్చడం న్యాయం కాదంటున్న ప్రజల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతున్నది. వివాదాలు, భయాలు సృష్టిస్తే పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయి అసలుకే మోసం వస్తుందన్న నిపుణుల హితవచనాలు ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదు. ఉద్యమ సమయంలో నాటి సమైక్యవాది లగడపాటి రాజగోపాల్ ఓ సందర్భంలో కరుడుగట్టిన తెలంగాణ ఉద్యమకారులు సైతం కన్నీరు పెట్టుకునే రోజు వస్తుందని శాపనార్థాలు పెట్టారు. రెండు జర్మన్ దేశాలు కలిసినట్టుగా విడిపోయిన తెలుగు రాష్ట్రాలు తిరిగి కలిసే అవకాశం ఉందని కొందరు అంచనాలు వేశారు. కర్నూలుకు చెందిన అప్పటి ఎంపీ హైదరాబాదులో సీమాంధ్రులకు రక్షణ లేదని, తుపాకులు ఇవ్వాలని అడిగాడు. కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్ అంటూ కొత్త రాగం ఎత్తుకున్నారు. మొత్తంగా తెలంగాణను ఒక విఫల రాష్ట్రంగా, వికల రాష్ట్రంగా చూపించడానికి, హైదరాబాద్‌ను తెలంగాణకు కాకుండా చేయడానికి స్వరాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో వ్యతిరేక శక్తులు చేయని ప్రయత్నం అంటూ లేదు. ఓటుకు నోటు ఆ కుతంత్రాల్లో భాగమే. ఇప్పుడు ఆ కుట్రలు వివిధ రూపాల్లో మళ్లీ మొలకెత్తుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేసీఆర్ పరిపాలన దక్షత, కేటీఆర్ కార్యశీలత వల్ల హైదరాబాదులో స్థిరపడ్డ ఇతర రాష్ట్రాల ప్రజలు, స్థానికులు కేసీఆర్ వైపు వచ్చి చేరారు. పిల్లకోడిని గద్దలు తన్నుకుపోకుండా తల్లికోడి కాపాడుకున్నట్టు ప్రత్యర్థుల కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొడుతూ కేసీఆర్ హైదరాబాద్‌ను కాపాడుకున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 సీట్లలో సాధించినవి కేవలం 3 కాగా, 2015 గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 150 సీట్లకు గాను 99 సాధించింది. హైదరాబాద్ ప్రజలలో వచ్చిన మార్పుకు అది తొలి సంకేతం. గ్రేటర్ చరిత్రలో ఏ పార్టీ ఈ స్థాయిలో ఏకపక్ష విజయం సాధించలేదు. ప్రజలు అందించిన స్ఫూర్తి, సహకారంతో హైదరాబాద్ అభివృద్ధిని పరుగులు పెట్టించడంలో కేటీఆర్ వందకు వంద మార్కులు కొట్టేశారు. 2009లో తొలిసారిగా అసెంబ్లీ బరిలో దిగినప్పుడు కేటీఆర్ ఉద్యమకారుడే కానీ రాజకీయాలకు కొత్త. పైగా ఆ ఎన్నికల నాటికి సిరిసిల్ల నియోజకవర్గం టీఆర్ఎస్(బీఆర్ఎస్)కు వడ్డించిన విస్తరి కాదు. అంతకుముందు అక్కడ గెలిచిన చరిత్రా లేదు. అయినా సిరిసిల్ల బరిలో దిగి నాటి నుంచి వరుసగా ఐదుసార్లు విజయం సాధిస్తూ వస్తున్నారు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి ప్రచార బాధ్యతలు నిర్వహిస్తూ సొంత నియోజకవర్గానికి ఒకటికి రెండుసార్లు వెళ్లినా సిరిసిల్ల ప్రజలు అర్థం చేసుకొని అక్కున చేర్చుకొని ఆదరించారు. తెలంగాణ ఉద్యమంలో అందరితోపాటు కేటీఆర్ కేసులు ఎదుర్కొన్నారు. కేటీఆర్‌కు ఉద్యమ నేపథ్యం ఉంది. ఉన్నత చదువుల జ్ఞానం ఉంది. మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ఐటీ పారిశ్రామిక రంగాల్లో కేటీఆర్ సాధించిన విజయాలతో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును, వైఫల్యాలను పోల్చి చూసుకుంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇక ఆయా రంగాల్లో కేటీఆర్ ప్రసంగాలను ప్రస్తుత ప్రభుత్వ అధినేతల ప్రసంగాలను పక్కపక్కనే ఉంచి సోషల్ మీడియా ఓ ఆటాడుకుంటున్నది. కేటీఆర్ ఎక్కడికక్కడ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి నిలదీసి ప్రశ్నిస్తున్నందుకు సహించలేక ఎటూ పాలు పోక మాంత్రికుల వేషాలు, మాయోపాయాలు, ఆంక్షలు, అభియోగాలకు తెగిస్తున్నారు. మొన్న ఏసీబీ కార్యాలయం నుంచి తెలంగాణ భవన్‌కు వచ్చిన కేటీఆర్ వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిందని మరో కొత్త కేసు పెట్టారు. ఇక ఫార్ములా కేసు వ్యవహారం న్యాయస్థానం దాకా వెళ్లింది. ఏం జరుగుతుందో కాలం నిర్ణయిస్తుంది. కాగా, కేటీఆర్‌ను ఉద్దేశించి ఆ కేరళలో అన్న మాటలు తెలంగాణలో పదేపదే ప్రతిధ్వనిస్తున్నాయి. 'స్టిల్ వియ్ బిలీవ్ ఇన్ యూ సర్'. కేటీఆర్‌కు ఉద్యమ నేపథ్యం ఉంది. ఉన్నత చదువుల జ్ఞానం ఉంది. మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ఐటీ పారిశ్రామిక రంగాల్లో కేటీఆర్ సాధించిన విజయాలతో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును, వైఫల్యాలను పోల్చి చూసుకుంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా ఇవి తెలిస్తే వెంటనే తింటారు



చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా మనకు డ్రాగన్ ఫ్రూట్ పండ్లు కనిపిస్తాయి. వీటినే పిటాయా అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఇప్పుడు ఎక్కడ చూసినా అందుబాటులో ఉంటున్నాయి. కేవలం చైనాకు మాత్రమే పరిమితం అయిన ఈ పండును ప్రస్తుతం మన దేశంలోనూ సాగు చేస్తున్నారు. అందువల్ల మనకు డ్రాగన్ ఫ్రూట్స్ విరివిగా లభిస్తున్నాయి. ఇక సీజన్ కావడంతో ప్రస్తుతం మనకు రహదారుల పక్కన డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి పైకి పింక్ రంగులో, లోపల తెలుపు రంగులో ఉంటాయి. తింటే రుచి కాస్త చప్పగా, వగరుగా ఉంటుంది. అయితే డ్రాగన్ ఫ్రూట్ పండ్లను నిజంగా మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు అనేక పోషకాలు లభిస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

**ప్రాణాంతక వ్యాధులు రావు..**

డ్రాగన్ ఫ్రూట్‌లో మన శరీరానికి కావల్సిన అనేకే విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా వీటిల్లో అధికంగానే ఉంటాయి. ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల బీటా సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తాయి. అందువల్ల డ్రాగన్ ఫ్రూట్స్‌ను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.

**అధిక బరువు, షుగర్‌కు చెక్..**

డ్రాగన్ ఫ్రూట్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజూ తినడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. దీంతో ఇతర అవయవాల ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి..**

డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు, కాలుష్యం బారి నుంచి రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, అసిడిటీ, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.




# పుష్ప-2 రీలోడెడ్‌లో యాడ్ అయిన కొత్త సీన్లు ఇవే...!

**'పుష్ప-2' లో ఈ నెల 17నుంచి అదనంగా 20 నిమిషాలు**


**ఇప్పుడు 'పుష్ప-2' నిడివి 3 గంటల 40 నిమిషాలు**

**రీ లోడెడ్ వెర్షన్ కు సూపర్ రెస్పాన్స్**




అల్లు అర్జున్-సుకుమార్ కలయిలో వచ్చిన 'పుష్ప-2: ది రూల్' సాధించిన విజయం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. భారతీయ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఇండియన్ ఫిల్మ్‌గా 'పుష్ప-2' సరికొత్త రికార్డును సాధించింది. ఈ సినిమా విడుదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు అనూహ్య రెస్పాన్స్‌తో రెండు వేల కోట్ల వసూళ్లకు చేరువలో ఉంది. కాగా ఈ చిత్రం నిడివికి అదనంగా మరో 20 నిమిషాల కొత్త సన్నివేశాలు జోడించారు మేకర్స్. ఈ నెల 17 నుంచి థియేటర్స్‌లో 'పుష్ప' రీలోడెడ్ వెర్షన్‌ను ప్రదర్శిస్తున్నారు. ఈ రీ లోడెడ్ వెర్షన్‌కు కూడా మంచి స్పందన వస్తోంది. రీ లోడెడ్ వెర్షన్ హౌస్‌ఫుల్స్‌తో ప్రదర్శింపబడుతోంది. సినిమా విడుదలై 40 రోజులు దాటుతున్నా ఇంకా పుష్ప-2 హౌస్‌ఫుల్స్ కలెక్షన్లతో దూసుక పోతుండటం ట్రేడ్ విశ్లేషకులను ఆశ్చర్యపరుస్తోంది. కాగా ఈ చిత్రంలో అదనంగా యాడ్ చేసిన కొత్త సన్నివేశాలు ఇవే... 1) ఎర్రచందనం చెన్నై బోర్డర్‌కు తరలించిన తరువాత షెకావత్ ( ఫహాద్), పుష్పరాజ్ మధ్య వచ్చే సన్నివేశంలో అదనంగా మంగళం శ్రీను, (సునీల్) దాక్షాయణి (అనసూయ)లు చెప్పే సంభాషణలు యాడ్ చేశారు 2) జాతర సన్నివేశంలో కావేరికి ( కావ్య) శ్రీవల్లి (రష్మిక మందన్నా)కు మధ్య కొన్ని సంభాషణలు 3) ఎర్రచందనం అనుకుని సంద్రను పట్టుకున్న షెకావత్ వద్దకు అది ఎర్రచందనం అని తేల్చే కమిటి రావడం 4) పుష్పరాజ్‌తో సిండికేట్ మీటింగ్... ఈ సన్నివేశంలో పుష్పరాజ్‌కు పవర్‌ఫుల్ డైలాగులు ఉంటాయి. పుష్పగాడు ఇది ఎర్రచొక్కా అంటే అందరూ ఎర్రచొక్కా అని నమ్మాలి... అనే డైలాగ్ ఈ మీటింగ్ సన్నివేశంలోనే ఉంటుంది. 5) రామేశ్వరంలో అండర్ వాటర్ లో బోట్‌ల కింద ఎర్రచందనం శ్రీలంకకు పంపే సన్నివేశానికి ముందు యాక్సిడెంట్‌లో జపాన్ డీలర్ హామీద్, జక్కారెడ్డి చనిపోయే సన్నివేశం... హామీద్‌ను షెకావత్ చంపే సన్నివేశం 6) అల్లు అర్జున్ జపాన్ ఎపిసోడ్... సినిమాలో ఇంట్రడక్షన్ సీన్‌కు ఇది లింకై ఉంటుంది. రీలోడెడ్‌లో ఈ జపాన్ సన్నివేశాలు హైలైట్‌గా ఉంటాయి. 7) జాలిరెడ్డి ఇంటికెళ్లి పుష్పరాజ్... జాలిరెడ్డితో మాట్లాడటం 8) క్లైమాక్స్‌లో చిన్నప్పుడు పుష్పరాజ్ దగ్గర అజయ్ లాక్కున చైన్‌ను కావేరి పెళ్లిలో అజయ్, పుష్పరాజ్ మెడలో వేయడం ఇలాంటి సన్నివేశాలతో పుష్ప-2 రీలోడెడ్ వెర్షన్ అత్యంత రక్తికట్టించింది. రీలోడెడ్ తరువాత ప్రేక్షకుల్లో ఉన్న చిన్న చిన్న కన్‌ఫ్యూజన్స్ విషయంలో అందరికి క్లారిటీ వచ్చేసింది.

# చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ ఫామ్‌లోకి వస్తడు.. దంచికొడుతడు : సురేశ్ రైనా





ఇటీవల పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులుపడుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ త్వరలో జరిగే చాంపియన్స్ ట్రోఫీ లో భారీగా పరుగులు సాధించి మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఆశాభావం వ్యక్తం చేశాడు. 2019 ప్రపంచకప్ తరహాలోనే బ్యాట్‌తో విశ్వరూపం చూపిస్తాడని పేర్కొన్నాడు. రైనా ఓ స్పోర్ట్స్ చానెల్‌తో మాట్లాడుతూ.. దుబాయి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సూర్యకుమార్ తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డాడు. చాంపియన్స్ ట్రోఫీ కోసం 15 మంది సభ్యులతో భారత జట్టును శనివారం బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో సూర్య కుమార్ యాదవ్, ఫాస్ట్ బౌలర్‌కు మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. సంజు శాంసన్ కెరియర్ నాశనం చేస్తున్నారన్న శశిథరూర్..! ఎంపిక కాకపోవడానికి కారణాలేంటో చెప్పిన కేసీఏ చైర్మన్..! ఈ క్రమంలో రైనా మాట్లాడుతూ సూర్య కుమార్ 360 డిగ్రీస్ ప్లేయర్ అని.. మ్యాచ్ ఏ దశలోనైనా ఓవర్‌కు తొమ్మిది పరుగులు చేయగలడని చెప్పాడు. బ్యాట్‌తో విభిన్నంగా ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం ప్రదర్శించగలడని.. సూర్యకుమార్ ఉంటే ఎక్స్ ఫ్యాక్టర్‌గా ఉండేవాడని తెలిపాడు. ఇప్పుడు ఆ బాధ్యత అంతా ఫామ్‌లో లేని టాప్-3 బ్యాట్స్‌మెన్‌పైనే ఉంటుందని చెప్పాడు. ఇక హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను జట్టులోకి తీసుకోవాలని మాజీ క్రికెటర్ సూచించాడు. జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా సందేహాస్పదంగా ఉందని.. షమీ తిరిగి వచ్చినా సిరాజ్‌ను ఎంపిక చేస్తే బాగుండేదని చెప్పారు. ఇప్పటికీ సిరాజ్ జట్టులో చోటు సంపాదించగలడని నమ్ముతున్నానని చెప్పాడు. చాంపియన్స్ ట్రోఫీలో ఆడేది 2023 ప్రపంచకప్ జట్టే..! మారింది నలుగురు ప్లేయర్స్ మాత్రమే సుమీ..! బుమ్రా ఫిట్ కాకపోతే సిరాజ్ జట్టులోకి వచ్చేందుకు అవకాశం ఉందని భావిస్తున్నట్లు తెలిపాడు. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ఇద్దరూ డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగలరని పేర్కొన్నాడు. బుమ్రా లేకపోతే సిరాజ్ బెస్ట్ చాయిస్‌గా తెలిపాడు. శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడంపై రైనా స్పందించాడు. ఈ నిర్ణయాన్ని విజనరీ స్టెప్‌గా అభివర్ణించాడు. భారత క్రికెట్‌లో సూపర్‌స్టార్ అని.. వన్డేల్లో అద్భుతంగా రాణించాడని ప్రశంసించాడు. యువ ఆటగాడిని ఎలా తీర్చిదిద్దాలో.. గిల్ జట్టుకు ఏం చేయగలడో రోహిత్‌కు తెలుసునని చెప్పాడు. రోహిత్ నేతృత్వంలోని జట్టుకు

## చాంపియన్స్ ట్రోఫీలో ఆడేది 2023 ప్రపంచకప్ జట్టే..!

# మారింది నలుగురు ప్లేయర్స్ మాత్రమే సుమీ..!




ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ శనివారం ముంబయిలో 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. అయితే, ఇందులో పెద్దగా మార్పులేమీ కనిపించలేదు. దాదాపు 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులే ఉన్నారు. కొత్తగా నలుగురి ఆటగాళ్లను తప్పించి.. వారి స్థానంలో మరో నలుగురికి స్థానం కల్పించింది. ఈ నలుగురిలో ఇద్దరు కొత్తగా ఐసీసీ వన్డే టోర్నీలో ఆడనున్నారు.

### 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికైన జట్టులో వన్డే ప్రపంచ కప్ జట్టులో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, రవీంద్ర జడేజా ఉన్నారు. కొత్తగా వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ చేరారు. ఈ నలుగురికి ఇదే తొలి చాంపియన్స్ ట్రోఫీ కావడం విశేషం. అయితే, అర్ష్‌దీప్, పంత్ ఇంతకు ముందు ఐసీసీ టోర్నీల్లో ఆడిన అనుభవం ఉంది. కానీ, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే మొదటి ఐసీసీ టోర్నీ. 2023 వన్డే ప్రపంచ కప్ జట్టులో, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ స్థానాల్లో ఈ నలుగురికి చోటు దక్కింది. హార్దిక్ గాయం కారణంగా దూరం కాగా.. శార్దుల్ ఠాకూర్‌కు అవకాశం వచ్చింది.

### వరుసగా మూడోసారి..

కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా మూడో చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్నారు. 2013లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. ఆ జట్టులోనే ఈ ముగ్గురు సైతం ఉన్నారు. టీమిండియా 2017లోనూ చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరిన జట్టులోనూ ముగ్గురు ఉన్నారు. తాజాగా ఈ ఏడాది జరుగనున్న ఐసీసీ ఈవెంట్‌లోనూ ఆడనున్నారు. వీరితో పాటు ప్రస్తుత జట్టులో చాంపియన్స్ ట్రోఫీ ఆడిన అనుభవం ఉన్న ఏకైక ఆటగాడు హార్దిక్ పాండ్యా మాత్రమే. హార్దిక్ 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టులో ఉన్నాడు. మిగతా 11 మంది ఆటగాళ్లు తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీ ఆడబోతున్నారు.

## బుమ్రాకు బెర్తు..

# హైదరాబాదీ సిరాజ్‌కు చుక్కెదురు

**షమీ రీఎంట్రీ, గిల్‌కు వైస్ కెప్టెన్సీ**

**ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, చాంపియన్స్ ట్రోఫీకి జట్టు ఎంపిక**




ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ఎంపికపై ఉత్కంఠకు తెరపడింది. ఇటీవలి పేలవ ప్రదర్శనకు చెక్ పెడుతూ అనూహ్య మార్పులకు ఆస్కారం ఉంటుందనుకున్న అభిమానులకు నిరాశే ఎదురైంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తో పాటు చాంపియన్స్ ట్రోఫీకి పెద్దగా మార్పులేమి లేకుండానే బీసీసీఐ జట్టును ఎంపిక చేసింది. గాయంతో ఇబ్బంది పడుతున్న బుమ్రాకు బెర్తు ఇచ్చిన సెలెక్టర్లు హైదరాబాదీ సిరాజ్‌కు మొండిచేయి చూపారు. రోహిత్‌శర్మకు డిప్యూటీగా గిల్‌కు చాన్స్ దొరకగా, గాయం నుంచి తేరుకున్న షమీ రీఎంట్రీ ఇచ్చాడు. అర్ష్‌దీప్‌సింగ్ వన్డేల్లోకి రాగా, ఆల్‌రౌండర్లకు పెద్దపీట వేశారు. ప్రక్షాళన అంటూ గప్పాలకు పోయిన బీసీసీఐ అనుభవానికే మొగ్గుచూపింది. ముంబై: స్వదేశంలో ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, పాకిస్థాన్ వేదికగా వచ్చే నెలలో జరిగే ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ శనివారం భారత జట్టును ప్రకటించింది. అనూహ్య మార్పులేమి లేకుండా 16 మందితో కూడిన జట్టును ఎంపిక చేసింది. బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెలెక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగర్కార్, కెప్టెన్ రోహిత్‌శర్మ జట్టు ప్రకటిస్తూ పలు అంశాలపై మాట్లాడారు. ఇటీవలి ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో గాయపడ్డ స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను ఎంపిక చేసిన సెలెక్టర్లు నిలకడగా రాణిస్తున్న హైదరాబాదీ స్పీడ్‌స్టర్ సిరాజ్‌కు మొండిచేయి చూపారు. గాయం నుంచి తేరుకున్న సీనియర్ పేసర్ షమీ..దాదాపు 14 నెలల తర్వాత తిరిగి జట్టులో చోటు దక్కించుకున్నాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్‌కు చోటు లభించింది. ఇక టీ20ల్లో మెరుగ్గా రాణిస్తున్న లెఫ్టార్మ్ పేసర్ అర్ష్‌దీప్‌సింగ్‌కు సెలెక్టర్లు వన్డేల్లో అవకాశం కల్పించారు. దుబాయ్‌లో పిచ్ పరిస్థితులను అంచనా వేస్తూ సెలెక్టర్లు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. రోహిత్‌శర్మకు డిప్యూటీగా శుభమన్ గిల్‌కు వైస్‌కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన సెలెక్టర్లు ఆల్‌రౌండర్లకు పెద్దపీట వేశారు. హార్దిక్‌పాండ్యాకు తోడు అక్షర్‌పటేల్, వాషింగ్టన్ సుందర్, జడేజాకు అవకాశం కల్పించారు. ఫస్ట్ చాయిస్ వికెట్‌కీపర్‌గా రిషబ్ పంత్ చోటు దక్కించుకోగా, రిజర్వ్‌గా కేఎల్ రాహుల్ వ్యవహరించనున్నాడు. యువ పేసర్ హర్షిత్‌రానాను కేవలం ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. ఫిట్‌నెస్ ఉంటేనే: బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో గాయపడ్డ బుమ్రా ప్రస్తుతం జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)లో పునరావాసం పొందుతున్నాడు. వచ్చే నెల 19వ తేదీ నాటికి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధిస్తేనే బుమ్రాకు జట్టులో చోటు ఉంటుందని సెలెక్టర్లు స్పష్టం చేశారు. ఒకవేళ అప్పటికి బుమ్రా ఫిట్‌నెస్ సాధించకపోతే అతని స్థానంలో పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌కుమార్‌రెడ్డి చోటు దక్కించుకునే అవకాశముంది. ఇదిలా ఉంటే బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లోబుమ్రా జతగా అదరగొట్టిన సిరాజ్‌ను సెలెక్టర్లు పక్కకు పెట్టారు. దీనిపై రోహిత్‌ను ప్రశ్నించగా, జట్టులో సమతూకం కోసం సిరాజ్‌ను దురదృష్టవశాత్తు ఎంపిక చేయలేకపోయామని సమాధానమిచ్చాడు. చాంపియన్స్ ట్రోఫీలో కేవలం ముగ్గురు పేసర్లకు పరిమితమయ్యామని పేర్కొన్నాడు. సిరాజ్ లేకపోవడం లోటైనా మాకు ఆప్షన్స్ లేవని అన్నాడు. ఇక ఫార్మాట్‌తో సంబంధం లేకుండా రాణిస్తున్న జైస్వాల్‌ను వన్డేల్లోకి తీసుకున్నామని వివరించాడు. ఇదిలా ఉంటే విజయ్ హజారేలో పరుగుల వరద పారించిన కరణ్ నాయర్‌ను సెలెక్టర్లు కనీసం పరిగణనలోకి తీసుకోలేకపోయారు.

**భారత జట్టు:**

రోహిత్(కెప్టెన్), గిల్(వైస్ కెప్టెన్), కోహ్లీ, శ్రేయాస్, రాహుల్, హార్దిక్, అక్షర్, సుందర్, కుల్దీప్, బుమ్రా, షమీ, అర్ష్‌దీప్, జైస్వాల్, పంత్, జడేజా, రానా (ఇంగ్లండ్ సిరీస్‌కు)

# ఫైనల్లో భారత్ ఖో ఖో ప్రపంచకప్




న్యూఢిల్లీ: అరంగేట్రం ఖోఖో ప్రపంచకప్‌లో ఆతిథ్య భారత్ అదరగొడుతున్నది. గ్రామీణ క్రీడలో తమకు తిరుగులేదని చాటిచెబుతూ మెగాటోర్నీలో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్లోకి దూసుకెళ్లాయి. శనివారం జరిగిన వేర్వేరు సెమీస్ మ్యాచ్‌లో మన జట్లు దుమ్మురేపాయి. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పురుషుల సెమీస్‌లో భారత్ 62-42తో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. పాయింట్ల కోసం ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి టర్న్‌లో ప్రతీక్ వైకర్, ఆదిత్య గన్పులెను దక్షిణాఫ్రికాన్లు సమర్థంగా నిలువరించగా, రెండో బ్యాచ్‌లో వచ్చిన అనికేత్ పోతె సఫారీలను రెండున్నర నిమిషాల పాటు అడ్డుకున్నాడు. రెండో టర్న్‌లో నిఖిల్, ఆదిత్య, గౌతమ్ రాణించడంతో భారత్ 24-20 ఆధిక్యం కనబరిచింది. కీలకమైన మూడో టర్న్‌లో రామ్‌జీ కశ్యప్, పబనీ సబర్, సుయాశ్ రాణించడంతో టీమ్‌ఇండియా గెలుపు ఖరారైంది. మరోవైపు మహిళల సెమీస్‌లో భారత్ 66-16తో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. ఆదివారం జరిగే ఫైనల్లో నేపాల్‌తో భారత్ తలపడుతుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710